# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ..100 బృందాలతో తనిఖీలు


ఏలూరు | సంపుటి:01 | సంచిక:86 | శనివారం | మార్చి 22, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru , Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




❖ మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న సీఎం





❖ అనంతరం భక్తులకు అన్నవితరణ కేంద్రంలో భోజనం వడ్డించిన సీఎం, కుటుంబ సభ్యులు

# వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం ట్రస్ట్ ఏర్పాటు

**-ప్రతి రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం...**

**-అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖ రాస్తాం**

**-తిరుపతిలో ముంతాజ్, ఎమర్, దేవాలోక్ హోటల్స్‌కు కేటాయించిన 35 ఎకరాలు రద్దు**

**-24 క్లైమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనే**

**-తిరుమలలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి, తిరుమల :- రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బంధీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తన మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం మీడియాతో సీఎం మాట్లాడారు. వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నాదేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నాం. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నాం. తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ.2,200 కార్పస్ ఫండ్ ఏర్పాటైంది. అన్నదానం ఒక మహత్తర కార్యక్రమం. ఇది శాశ్వతంగా జరుగుతుంది. నేను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించా. మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణదానం తీసుకొచ్చాం. ఏడు కొండలు వేంకటేశ్వరస్వామి సొంతం. ఇక్కడ అపవిత్రం చేయడం, వ్యాపారాలు జరగకూడదు. గతంలో అసెంబ్లీలో ఏడుకొండలు కాదు 5 కొండలు అని వ్యాఖ్యానించినప్పుడు పోరాడాం. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలో నాపై 24 క్లైమోర్‌మైన్స్ పేల్చారు. అన్ని క్లైమోర్స్ పేల్చినప్పుడు నేను ప్రాణాలతో బతికేవాడిని కాదు..సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టారు. ఇందులో వేంకటేశ్వరస్వామి మహిమ ఏంటో ఆలోచించుకోవాలి. 24 క్లైమోర్ పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరు. వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికాను. 3 హోటళ్లకు కేటాయించిన భూమి రద్దు చేస్తున్నాం గత ఐదేళ్లలో తిరుమల పవిత్రత కోసం చాలా పోరాటాలు చేశాం. అందుకే అధికారంలోకి వచ్చాక వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచే ప్రక్షాళన చేపడతామని చెప్పి చేశాం. కొండకు ఆనుకుని ఉన్న ముంతాజ్, ఎమర్, దేవాలోక్ హోటల్స్‌కు అనుమతులు ఇచ్చి 35.32 ఎకరాలు కేటాయించారు. ఈ కేటాయింపులను రద్దు చేస్తున్నాం. ఏడు కొండనలు ఆనుకుని ఎవరూ వ్యాపారం చేయడం, అపవిత్రం చేయడానికి వీల్లేదు. టీటీడీలో పని చేసే ప్రతి ఒక్కరినీ కోరుతున్నాం...వేంకటేశ్వరస్వామి పవిత్రను కాపాడటానికి ఒకడుగు ముందుకేయాలిగానీ వ్యక్తిగత ప్రయుజనాల కోసం వ్యవహరించ వద్దు. దేశం, ప్రపంచలో వేంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటానికి కంకణం కట్టుకున్నాం. టీటీడీలో పని చేసేవారు హిందువులై ఉండాలి...ఇతర మతస్తులను గౌరవ ప్రదంగా మరోచోట అవకాశం కల్పిస్తాం. క్రిస్టియన్, ముస్లిం ఆలయాల్లో కూడా ఇతర మతస్తుల ఉండరు. ఏ మతానికి సంబంధించిన ఆలయాల్లో ఆ మతం వారే ఉంటారు. దేశంలోని అన్ని రాజధానుల్లో వేంకటేశ్వరస్వామిని దేవాలయం నిర్మించాలని సంకల్పించాం. దీనికోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాస్తాం. ప్రపంచ దేశాల్లో హిందువుల ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మిస్తాం.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించడం లేదు

న్యూఢిల్లీ : ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని విధానాన్ని అనుసరిస్తోందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం రాజ్యసభలో ఉద్ఘాటించారు. దేశంలో నక్సలిజాన్ని 2026 మార్చి నాటికి నిర్మూలించనున్నట్లు కూడా మంత్రి స్పష్టం చేశారు. హోమ్ మంత్రిత్వశాఖ నిర్వహణపై చర్చకు అమిత్ షా సమాధానం ఇస్తూ, ప్రభుత్వం 370 అధికరణం రద్దు ద్వారా రాజ్యాంగ నిర్మాతల కలను సాఫల్యం చేసిందని వెల్లడించారు. '370 అధికరణం కాశ్మీర్‌లో వేర్పాటువాదానికి ప్రాతిపదిక. అయితే, ఆ అధికరణాన్ని తాత్కాలికం చేసినందుకు, దానిని రద్దు చేసే విధాన్ని కూడా అధికరణంలో చేర్చినందుకు రాజ్యాంగ రూపశిల్పులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను' అని చెప్పారు.'అయితే, వోటు బ్యాంకు రాజకీయాలు, మూర్ఖపు పట్టుదల కారణంగా 370 అధికరణం కొనసాగింది. 2019 ఆగస్టు 5న 370 అధికరణాన్ని



రద్దు చేయడమైంది. దేశంలో ఇద్దరు ప్రభుత్వాధినేతలు, రెండు రాజ్యాంగాలు, రెండు పతాకాలు ఉండరాదన్నది మన రాజ్యాంగ రూపశిల్పుల కల' అని ఆయన తెలిపారు. 370 అధికరణం రద్దు అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులతో భారతీయ యువత బంధం దాదాపుగా మాయమైందని హోమ్ శాఖ మంత్రి చెప్పారు. యుపిఎ హయాంలో ఒకప్పుడు పరిపాటిగా ఉన్న ఉగ్రవాదులను ఘనంగా కీర్తించడం ఎన్‌ఎడి పది సంవత్సరాల పాలనలో అంతమైందని తెలిపారు. 'పది సంవత్సరాల క్రితం ఉగ్రవాదుల అంత్యక్రియల ఊరేగింపులు సాధారణంగా ఉండేవి.


మిగతా 2లో


## పోసాని కృష్ణమురళీకి ఊరట.. బెయిల్ మంజూరు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి: చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సినీ నటుడు పోసాని కృష్ణమురళీపై నమోదైన కేసులో ఆయన్ని పోలీ సులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆయనకు బెయిల్ మం జూ రైంది. పోసాని బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన గుంటూరు సిఐడి కోర్టు బెయిల్‌ను మంజూరు చేసింది. ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. అయి తే సిఐడి అధికారులు మరోసారి పోసానికి కస్టడీలోకి తీసుకొనే ప్రయత్నం చేశారు. కానీ, ఈలోపే కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

## బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 202324 (2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు) 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది.'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం.


మిగతా 2లో


# అలహాబాద్ హైకోర్టు 'చెత్త బుట్ట కాదు'




ప్రయాగ్‌రాజ్ : అధికారిక నివాసంలో భారీ ఎత్తున నగదు కట్టలు వెలుగు చూసినట్లుగా తెలుస్తున్న ఢిల్లీ హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బదలీని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ శుక్రవారం వ్యతిరేకించింది. అలహాబాద్‌హైకోర్టు 'చెత్త బుట్ట కాదు' అని అసోసియేషన్ వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టు కొలీజియం ఆ న్యాయమూర్తిని బదలీ చేసిందన్న వార్త వచ్చిన వెంటనే ఆమోదించిన ఒక తీర్మానంలో అసోసియేషన్ 'జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు సుప్రీం కోర్టు బదలీ చేయడం మాకు దిగ్భ్రాంతి కలిగించింది' అని తెలియజేసింది.

అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది అనిల్ తివారీ సంతకం చేసినట్లు తీర్మానం తెలిపింది. న్యాయమూర్తి ఇంటిలో బహిర్గతమైన 'లెక్క చూపని డబ్బు రూ. 15 కోట్లు'అని తీర్మానం వెల్లడించింది. 'సుప్రీం కోర్టు ఈ వ్యవహారాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకుని, జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది.అలహాబాద్ హైకోర్టు ఒక చెత్త బుట్టా అనే తీవ్ర ప్రశ్నను కొలీజియం నిర్ణయం లేవనెత్తుతోంది' అని తీర్మానం పేర్కొన్నది. జస్టిస్ వర్మ బదలీపై ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు అలహాబాద్ హైకోర్టులో న్యాయమూర్తుల కొరత వంటి సమస్యలను,


మిగతా 2లో


# ఢిల్లీ హైకోర్టు జడ్జిపై సుప్రీం కోర్టు దర్యాప్తు మొదలు

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. యశ్వంత్ వర్మను అలహాబాద్‌హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరగలదు.భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన



అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే ప్రక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.


మిగతా 2లో

ప్రజాభూమి

**మా జోలికొస్తే అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగులుతుంది : ఖమేనీ**

టెహ్రాన్ :యెమెన్ లోని హూతీలపై అమెరికా భీకర స్థాయిలో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హూతీ తిరుగుబాటు దారుల చర్యలకు ఇరాన్‌తో ముడిపెడుతూ , తదుపరి దాడులకు పాల్పడితే టెహ్రాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలపై తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ స్పందించారు.

యెమెన్‌కు చెందిన హూతీలు తాము చెప్తే దాడులకు పాల్పడలేదని, ఆ విషయంలో వారికి సొంత కారణాలు ఉన్నాయని పేర్కొన్నారు.తాము ఎప్పుడూ ఎవరితోనూ ఘర్షణలు ప్రారంభించలేదని, అలా అని ఎవరైనా తమ జోలికి వస్తే మాత్రం ఊరుకోమని అన్నారు. సంబంధం లేని విషయాల్లో టెహ్రాన్‌పై అనవసర ఆరోపణలు చేస్తే అమెరికాకు గట్టి దెబ్బ తగులుతుందని హెచ్చరించారు.

ఇటీవల హూతీలపై అమెరికా దాడులు చేస్తోంది. హుతీల ప్రతి కదలికలను ఇరాన్ నిర్దేశిస్తోందని, ఆయుధాలు, నగదు , అత్యాధునిక సైనికసామగ్రితోపాటు నిఘా సమాచారాన్ని పంచుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య ,నౌకాదళ నౌకలను ఏ ఉగ్రవాద దళమూ ఆపలేదని అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ

## మందుల షాపులు, మందుల ఏజెన్సీలపై దాడులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ(క్రైం)

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నిర్ధేశానుసారం ఈగల్ టీమ్ ఐజీ మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, స్థానిక పోలీసు లు, డ్రగ్స్ డిపార్ట్ మెంట్ ల ఆధ్వర్యంలో టీమ్ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డ్రగ్స్ దుర్వినియోగంపై మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీల పై దాడులు నిర్వహించామని ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కొటిక్స్ (గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఐజీ ఆకే రవి కృష్ణ, తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ ఆదేశాలతో, హోం మంత్రి వంగలపూడి అనిత సూచనలకు అనుగుణంగా ఆపరేషన్ గరుడ ను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర డిజిపి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గుణదలలో మందుల షాపు వద్ద పాత్రికేయులతో ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ ఈ తనిఖీలకు ఆపరేషన్ గరుడ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ ను నిర్వహించినట్లు తెలిపారు.

ఆపరేషన్ గరుడ లో భాగంగా శుక్రవారం ఉదయం గుణదలలో గల ముందుల షాపులో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మెడికల్ షాప్స్ లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని అటువంటి మందుల అమ్మకం జరుగుతుందేమో పరిశీలిస్తున్నామన్నారు. ALBENDAZOLE వంటి కొన్ని మత్తు ఇచ్చే టాబ్లెట్స్ ఇంజక్షన్స్ ను కొనుగోలు చేసి యువత బానిసలుగా మారుతున్నారు.. గంజాయిని కట్టడి చేస్తున్న నేపథ్యంలో యువత ఈవిధమైన నిబంధనలకు విరుద్ధంగా మందులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గతంలో కంటే కట్టుదిట్టంగా ఎన్ డి పి ఎస్ యాక్ట్ ను అమలు చేస్తామన్నారు.

యువత ఇలాంటి మత్తు టాబ్లెట్ లకు బానిసలు కాకుండా ఉండాలని వారికి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు జరిపి ఇటువంటి అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ తెలిపారు. డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మందులకు సరిగా బిల్లులు ఇవ్వని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మందులు అమ్మే మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామన్నారు

# ప్రముఖ కంపెనీల పేరుతో నాసిరకం మెడిసిన్ సేలింగు

ప్రజాభూమి పలాస:

అధిక ధరలకు మందులు అమ్మకాలు పది రూపాయలకు తెచ్చి వందకు అమ్మకాలు తనిఖీలు చేయని డ్రాగన్స్పెక్టర్ మంథని ముడుపులు పుచ్చుకుంటున్న ఇటు చూడని డ్రగ్ ఇన్స్పెక్టర్ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తో పాటు మందస వజ్ర కొత్తూరు మండలాల్లో నీ కొన్ని మందుల షాపులు యజమానులు నిబంధనలు పాటించడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా ప్రజలు రోగాలకు తగిన మందులు ఇక్కడ ఇస్తామని రోగులకు నన్ని బలికి నిలువుగా దగా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి గుర్తింపు ఉన్న బ్రాండ్ మందుల పేరుతో నాసిరకము మందులు అమ్మకాలు చేస్తూ భారీగా సొమ్ములు కాజేస్తున్నారని పలువురు విమర్శలు ఉన్నాయి ఎక్కడ మందులు షాపులు ఏడాదికి ఒక్కసారైనా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు ఆ అధికారి నెల నెల ముడుపులు తీసుకుంటూ ఇక్కడ మందులు షాపు లను తనిఖీలు చేయడం లేదు అనే విమర్శలు ఉన్నా యి పది రూపాయలు కొని 100 రూపాయలు అమ్ముకాలు చేస్తూ ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారు.

ఎక్కడ మెడికల్ షాపుల్లో నిబంధనలకు వివరణంగా మందులు అమ్మకాలు జరుగుతున్న అడిగే నాథుడే లేకపోవడం తో వారు ఆడింది ఆటగా పాడింది పాటగా సాగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి పలాసలో అంతా ఆ ఒక్కడే సూత్రధారి అమ్మిన మెడిసిన్ కు బిల్లులు ఇవ్వకపోయినా నో ప్రాబ్లం పలాస కాశీబుగ్గలోని కొన్ని మెడికల్ షాపులకు సంబంధించిన వ్యవహారం అంతా ఓ సూత్రధారికి తెలుసట ఆ పెద్దమనిషి రెండు దశాబ్దాలుగా ఇక్కడ చలామణిలో ఉన్నారని ప్రచారం అయితే ఇక్కడ అన్ని సంఘ పెద్ద కలిసన్న లోనే జరుగుతుంది అనే విమర్శలు వినిపిస్తుంది దశాబ్దము దాటిన ఆ పెద్దమనిషి అన్ని చూసుకోవడం వల్ల ఎక్కడ మెడికల్ దుకాణాలకు చెందిన కొందరు అక్రమ మందులు అమ్మకాలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి ఎప్పటికైనా ఉన్నతాధికారులు ఇక్కడ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.







## నిమిషానికి రూ. కోటికి పైగా అప్పులు: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రోజుకు రూ.1700 కోట్లకు పైగా కాంగ్రెస్ సర్కార్ అప్పు చేస్తోందని బిజెపి పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అప్పు రూ. 8.6 లక్షల కోట్లు ఉందన్నారు. బడ్జెట్ పై శాసన సభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమిషానికి రూ. కోటికి పైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని చెప్పారు. కులగణన సర్వేలో రాష్ట్ర జనాభా 3.54 కోట్లు తేలిందని, రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉందని తెలియజేశారు. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలని ప్రశ్నించారు.యూపిఎ కంటే ఎన్డియే హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయన్నారు. యూపిఎ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేదని, యూపిఎ హయాంలో కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో 10 శాతం పెంచి 42 శాతం చేశారని పేర్కొన్నారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆ నెంబర్లకు యుపిఐ సేవలు బంద్

న్యూఢిల్లీ: ఇప్పుడు ఎక్కడ చూసినా.. యుపిఐ పేమెంట్లే కనిపిస్తున్నాయి. చిన్న నుంచి పెద్ద వరకూ ప్రతీ ఒక్కరు ఈ యుపిఐతో పేమెంట్లు చేయడానికి అలవాటు పడ్డారు. అయితే యుపిఐ యూజర్లకు త్వరలోనే షాక్ తగలనుంది. కొన్ని నెంబర్లకు యుపిఐ సేవలు నిలిపివేస్తున్నట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పిసిఐ) వెల్లడించింది. ఏప్రిల్ 1వ తారీఖు నుంచి యాక్టివ్‌గా లేని, రీ అసైన్ చేసిన మొబైల్ నెంబర్లకు యుపిఐ సేవలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

మోసాలు, అనధికార లావాదేవీలను నిరోధించడానికి ఈ నెంబర్లను తొలగించాలని ఎన్‌పిసిఐ బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లను(పిఎస్‌పి) అదేశించింది. దీంతో మొబైల్ నెంబర్ మార్చినప్పటికీ.. బ్యాంకులో అప్‌డేట్ చేయని యూజర్లపై, చాలాకాలంగా కాల్స్, ఎస్ఎంఎస్, లేదా బ్యాంకింగ్ అలర్ట్స్ రాని ఇన్‌యాక్టివ్ నెంబర్లు యూజర్లపై, తమ బ్యాంకు వివరాలను అప్‌డేట్ చేయకుండా.. నెంబర్‌ను సరెండర్ చేసిన యూజర్లపై, తమ పాత నెంబర్‌ను వేరొకరికి కేటాయించిన యూజర్లపై దీని ప్రభావం ఉండనుంది.




## మంత్రి ఫరూఖ్ కు భార్యావియోగం... దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు, పవన్, లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ కు భార్యావియోగం కలిగింది. ఆయన భార్య షహనాజ్ హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ మరణించారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని సీఎం చంద్రబాబు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని, ఈ కష్ట సమయంలో గుండె నిబ్బరంతో ఉండాలని మంత్రి ఫరూఖ్ ను కోరుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ కన్నుమూశారని తెలిసి చింతించానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జీవిత భాగస్వామి దూరమైన బాధను తట్టుకునే మనోధైర్యాన్ని ఫరూఖ్ గారికి ఇవ్వాలని దేవుడ్ని కోరుకుంటున్నానని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ గారి అర్ధాంగి షహనాజ్ గారు పవిత్ర రంజాన్ మాసంలో ఇంతిఖాల్ అయ్యారని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆమెకు జన్నత్ లో ఉన్నతమైన స్థానం ప్రసాదించాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఫరూఖ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు.

# ఢిల్లీ హైకోర్టు జడ్జిపై సుప్రీం కోర్టు దర్యాప్తు మొదలు

మొదటిపేజీ తరువాయి

ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీ జియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రము ఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది.కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాలని వారు కోరినట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ సభ్యుల ప్రకారం 19 నిమిషాలే మాట్లాడాలి: శ్రీధర్ బాబు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

పార్టీలకు ఉన్న సభ్యుల ప్రకారం సభలో మాట్లాడాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బిఆర్ఎస్ సభ్యుల ప్రకారం 19 నిమిషాలే మాట్లాడాలని, బిజెపి, ఎంఐఎం సభ్యులు నాలుగు నిమిషాలు మాట్లాడాలని, సిపిఐ సభ్యులు సభలో రెండు నిమిషాలు మాట్లాడాలని పేర్కొన్నారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. క్రియాశీలకంగా మాట్లాడితే మరింత సమయం మాట్లాడే అవకాశం ఉంటుందని వివరించారు. 2024 బడ్జెట్‌కు సంబంధించి చెప్పిందే చెబుతున్నారని, తాము కూడా 2014 నుంచి ఖర్చుల గురించి మాట్లాడవచ్చా? అని అడిగారు. సభ్యులు ఎంత సేపు మాట్లాడాల్లో అన్ని పక్షాలకు స్పీకర్ చెప్పాలన్నారు.

## ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించడం లేదు

మొదటిపేజీ తరువాయి

జనం వారిని కీర్తిస్తుండేవారు. కానీ ఇప్పుడు, ఉగ్రవాదులు హతమైనప్పుడు వారిని వెంటనే ఖననం చేస్తున్నారు. ఒకప్పుడు ప్రభుత్వ సౌకర్యాలు అనుభవించిన వారి బంధువులను ప్రభుత్వ పదవుల్లో నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించి గట్టి సందేశం పంపింది’ అని ఆయన తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం, రాష్ట్రాల్లో వామపక్ష తీవ్రవాదం, ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు సమస్యలు భారత్‌కు అతిపెద్ద సమస్యలు ఉన్నాయని అమిత్ షా చెప్పారు.

‘నాలుగు దశాబ్దాల్లో సుమారు 92 వేల మంది పౌరులు హతులయ్యారు. వాటిని అణిచేందుకు సంఘటిత కృషి ఏమీ జరగలేదు. మోడీ ప్రభుత్వం ఆ పని చేసింది’ అని ఆయన తెలిపారు. మోడీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించడం లేదని హోమ్ శాఖ మంత్రి స్పష్టం చేశారు. ఉగ్ర సంఘటనల్లో పౌరులు, భద్రత సిబ్బంది మరణాల సంఖ్య బాగా తగ్గిపోయిందని, కాశ్మీర్ లోయలో రాళ్లు రువ్వే ఘటనలు ముగిసాయని కూడా ఆయన తెలిపారు.

‘మోడీ ప్రభుత్వ హయాంలో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్ర ఘటనలు కూడా బాగా పడిపోయాయి’ అని ఆయన చెప్పారు. ‘పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా జమ్మూ కాశ్మీర్‌లో అట్టడుగు స్థాయి నుంచి ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని కూడా అమిత్ షా తెలియజేశారు.

‘జమ్మూ కాశ్మీర్‌లో 201924 కాలంలో సుమారు 40 వేల ప్రభుత్వోద్యోగాల కల్పన జరిగింది. 1.51 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పన జరిగింది. నైపుణ్య క్లబ్‌లు పని చేస్తున్నాయి’ అని ఆయన చెప్పారు.పూర్వపు ప్రభుత్వాలు నక్సలిజానికి వ్యతిరేకంగా చర్య తీసుకోలేదని కూడా ఆయన ఆరోపించారు. ‘2026 మార్చి 21 నాటికి దేశంలో నక్సలిజం అంతం అవుతుంది’ అని హోమ్ శాఖ మంత్రి స్పష్టం చేశారు. ఈశాన్య ప్రాంతం గురించి అమిత్ షా ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతం మొత్తం మీద ప్రశాంతంగా ఉందని.

మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నూతన అభివృద్ధి శకం ఆవిర్భవించిందని చెప్పారు. ‘2019 నుంచి మేము దాదాపు 19 ఒప్పందాలపై సంతకాలు చేశాం. అదే కాలంలో ఈశాన్య ప్రాంతంలో దాదాపు పది వేల మంది తీవ్రవాదులు లొంగిపోయారు’ అని అమిత్ షా తెలియజేశారు.


## బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది

మొదటిపేజీ తరువాయి

ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక’ అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు.

ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు.అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.‘ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది’ అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

## అలహాబాద్ హైకోర్టు ‘చెత్త బుట్ట కాదు’



మొదటిపేజీ తరువాయి

సుప్రీం కోర్టు ‘పదే పదే’ హైకోర్టును అభిశంసించడాన్ని కూడా అసోసియేషన్ తమ తీర్మానంలో ప్రస్తావించింది. ‘ప్రస్తుతం మేము ముఖ్యంగా న్యాయమూర్తుల కొరత వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాం. దీని వల్ల కొత్త కేసుల విచారణ నెలల తరబడి జరగడం లేదు. దీనితో చట్టబద్ధ పాలనపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతోంది.

అయితే, మాది చెత్త బుట్ట అని దీని అర్థం కాదు. మేము అవినీతిని ఆమోదించేందుకు సిద్ధంగా లేము’ అని అసోసియేషన్ తమ తీర్మానంలో స్పష్టం చేసింది.

అక్టోబర్,



## సజావుగా పదో తరగతి పరీక్షలు- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్‌రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక చికిత్సకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని, భద్రతతో పాటు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉండాలని అధికారులను, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## పులమతిలో వైద్య శిబిరం




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలం తూముకుంట చెక్ పోస్టులో ఉన్న వాసవ్య మహిళా మండలి విప్రోకేర్స్ సహకారంతో నిర్వహిస్తున్న కుశాల్ హెల్త్ కేర్ వైద్యులు, వైద్య బృందంచే శుక్రవారం పులమతిలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 61 మంది మహిళలకు పరీక్షలను నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ అనూష మాట్లాడుతూ, వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించిన మహిళల్లో అత్యధిక శాతం రుతుక్రమ సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. అందుకోసం దీనిపై మహిళలకు సమగ్రంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు వైద్య పరీక్షలు

### పౌష్టికాహారం అందజేసిన చైర్మన్ రమానందన్.



ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకట చిరంజీవి 50 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. గర్భవతులు క్రమం తప్పక ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. నెలసరి టీకాలను వేయించుకోవాలన్నారు. మానసిక, శారీరక ఒత్తిళ్లకు గురికారాదు అన్నారు. అనంతరం లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ రమా నందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన జీవితకాలం లేపాక్షి లో గర్భవతులకు అన్నదానం నిర్వహిస్తానన్నారు. వీరభద్రాలయ అభివృద్ధికి తన వంతు మరింత కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యం, సిహెచ్ఓ సీత లక్ష్మి, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి వైద్య, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

### -ఆరోగ్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఫైరోజా బేగం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజా సంక్షేమం దృష్ట్యా అన్ని ఆరోగ్య కార్యక్రమాలు సకాలంలో ప్రజలకు చేరువయ్యేలా ఆరోగ్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఫైరోజా బేగం సూచించారు. శుక్రవారం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ప్రసూతివార్డు, పట్టణంలోని అయిదు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులు, ల్యాబ్ నిర్వహణ, మందుల పంపిణీ తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్.సి.డి. సర్వే, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డ్స్ పంపిణీ, ఆరోగ్యశ్రీ వివరాలు పరిశీలించి అన్ని కార్యక్రమాలు లక్ష్య సాధన దిశగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సమీకృత పంట కుంటల ప్రాధాన్యాన్ని చాటిచెప్పండి

### - వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:


మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉపాధి హామీ పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రివర్యులు దిశానిర్దేశం చేశారు. వేసవిలో ఉపాధి హామీ వేతనదారులకు తాగునీరు, నీడ, ఇబ్బందిలేని పనివేళలు సహా కల్పించాల్సిన ఇతర సౌకర్యాలపై సూచనలు చేశారు. రోజువారీ సగటు వేతనం రూ. 300 వచ్చేలా చూడటంతో పాటు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న సమీకృత పంట కుంటలు, వివిధ పనులపైనా మార్గనిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ అధికారులతో



మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బంది లేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదం చేస్తాయన్నారు. పంట కుంటల్లో చేపలు పెంచుతూ, కుంట గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టి అదనపు ఆదాయం కూడా పొందొచ్చని.. ఈ సమీకృత పంట కుంటల లాభాలను రైతులకు వివరించాలన్నారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని.. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## "అనంత" జిల్లా అభివృద్ధికి మరింత నిధులివ్వండి :పార్లమెంటులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురము పార్లమెంటు నియోజకవర్గం లో అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంటులో విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్లమెంట్లో జలశక్తి మంత్రిత్వ శాఖకు మంజూరైన నిధులపై జరిగిన చర్చలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. జిల్లాకు మరింత నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ కు, దేశంలోని నీటి భద్రతను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. 2025-26 బడ్జెట్‌లో జలశక్తి మంత్రిత్వశాఖకు రూ.99,503 కోట్లు కేటాయించడం ప్రాధాన్యత సంపన్నమైన అడుగు అని ఎంపీ ప్రశంసించారు. అయితే, అనంతపురము జిల్లా దేశంలో రెండవ అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతంగా ఉండటంతో ఇక్కడి రైతులు తీవ్రంగా నీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

2014-2019 మధ్య చేపట్టిన పలు ప్రాజెక్టుల ద్వారా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ విస్తరణ, డ్రిప్, స్ప్రింక్లర్ సాగుకు అధిక సబ్సిడీలు అందించామని, ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం వరకు సబ్సిడీ ఇచ్చి బోరు సాగును ప్రోత్సహించామని ఎంపీ గుర్తు చేశారు. అలాగే, పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి రాయలసీమ భవిష్యత్తుకు మార్గదర్శనం చేసామని అన్నారు. కానీ, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ముఖ్యమైన లిఫ్ట్ పంపులు నిలిచిపోవడం, కాలువలు అసంపూర్తిగా ఉండటంతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు సత్వరంగా పూర్తయ్యేలా చూడాలని, అనంతపురం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని కోరారు. అంతేగాక, అనంతపురాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా సంవత్సరానికి రూ.100 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేయాలని, అదనంగా రైతులకు ఉచిత సోలార్ పంపులను అందించే అవకాశాలను కూడా పరిశీలించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.

## తాగునీటి సమస్యపై సత్వరమే పరిష్కారం

### - కొత్త బోర్లు ఏర్పాటుతో తొలగిన నీటి కష్టాలు



ప్రజాభూమి, వేంపల్లె

గత వారం రోజులుగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో వేంపల్లెకి చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. అయితే శాస్వత పరిష్కార కోసం తాగునీటి సమస్యపై పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి దృష్టికి ఆ పార్టీ నేతలు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన బిటెక్ రవి తో పాటు వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లు అందుకు తగిన ఏర్పాట్లకు కృషి చేశారు. నీటి శాతం అడుగంటిన చోట కొత్త బోర్ల ఏర్పాటుకు ఆదేశించారు. సిమెంట్ రోడ్లకు మంజూరైన నిధులను రద్దు చేసి, ఆ నిధుల బదులుగా తాగునీటికి అవసరమైన కొత్త బోర్లు ఏర్పాటు చేశారు. బోర్లు, మోటార్లు, పైపులైన్లు ఏర్పాటుకు డిఎంఎఫ్ఓ నిధుల కింద మంజూరైన వీటిని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, వేమాకుమార్ లు పూజలు నిర్వహించి, కొత్త బోర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, షరీఫ్, మహమ్మద్, భాస్కర్, గంగాధర్ రెడ్డి, వెంకటేష్, శివ, వెంకటపతి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విమల ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం-కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రమణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని గ్రహించి కూటమి ప్రభుత్వం గోరంట్ల మండలం బూదిలి గ్రామంలో రోడ్డు పక్కన దళితుల ఇళ్ల కూల్చివేతకు పాల్పడిందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ ఆరోపించారు. బూదిలి గ్రామంలో విమల ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. ఈ విషయంపై శుక్రవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో కేవీపీఎస్ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలం బూదిలి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న విమల కుటుంబానికి కేవీపీఎస్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ, రోడ్డు పక్కన దళితులు నివాసం ఉన్నారని, ఆ నివాసాల చోట చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా వారందరూ అభివృద్ధి చెందుతారన్న ఈర్ష్యతో కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ధనిక వర్గాలు ఇళ్ల కూల్చివేతకు పాల్పడ్డారన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందితే తమకు బానిసలుగా ఉండరని భావించి ఇలాంటి పనులకు పెత్తందారులు పాల్పడ్డారన్నారు. ఉన్న ఇంటిని కోల్పోయి ఆర్థికంగా చితికిపోయిన విమల ఆత్మహత్య చేసుకుందన్నారు. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన విమల కుటుంబానికి రూ. 20 లక్షలు నష్టపరిహారాన్ని అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 42 ఇళ్లు ఉన్న దళిత కాలనీ కూల్చి వేయాలని చూస్తే కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో నివాసముంటూ, పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు ఈశ్వరమ్మ, గంగప్ప, సరస్వతి, గంగమ్మ, చంద్రమ్మ, రాయుడు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో యూనివర్సిటీలో ప్రపంచ కవితా దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, తెలుగుశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆంగ్ల, తెలుగు శాఖల సాహిత్య విద్యార్థులకు ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కవిత్వం మనకు దేవునికి మధ్య ఛానల్ అని, మనకు మన మనసుకు, మనకు ప్రపంచానికి మధ్య ఛానల్ వంటిదని అభివర్ణించారు. కవిత్వం ప్రవాహశీలమైనదని, కవిత్వం లోని అంతరార్థం పరిస్థితులను బట్టి అర్థమవుతుందని అన్నారు. యతి, ప్రాసలు కావాలని దిగులు చెందకుండా మీ భావాలకు అక్షర రూపం ఇవ్వాలని క్రమంగా కవిత్వం అలవాటు అవుతుందని విద్యార్థులకు సూచించారు. కవి మనస్సుకు అనంతలోకాలను చుట్టే శక్తి ఉందని భావాలకు అక్షర రూపం ఇవ్వడాన్ని అలవర్చుకోవాలన్నారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ వంటి త్రీ భాషలలో తనదైన శైలిలో కవిత్వంలోని మాధుర్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఎంతో సాహిత్య పటిమతో తనను పరిచయం చేసిన తెలుగు అధ్యాపకులు డా. తలారి వాసు కు కవిత్వంతో అభినందనలు తెలిపారు. తరువాత సోషల్ వర్క్ పూర్వ విద్యార్థి చిన్నబాబు, ఇంగ్లీషు విభాగ విద్యార్థి వి.దయానా, ఎకనామిక్స్ విద్యార్థి జి.రాణి లు తమ కవిత్వాలను చదివి వినిపించారు. విద్యార్థులను వీసీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, ఆచార్య కె.ఎస్.రమేష్, ఆంగ్ల విభాగాధిపతి డా.ఎన్.సజనారాజ్, తెలుగుశాఖాధిపతి డా.డి.లక్ష్మీనరసమ్మ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవీరుల వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

ప్రజాభూమి ,వేలేరుపాడు



భారత స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ప్రాణాలొడ్డిన అమరవీరుల వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని సిపిఐ శ్రేణులు పిలుపునిచ్చారు.అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బందం నాగేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు మాట్లాడుతూ, 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరికొయ్యాలని ముద్దాడిన విప్లవ వీరుల భగత్ సింగ్, శివరాం రాజ్ గురు, సుఖదేవ్ దావర్ 94వ వర్ధంతి నీ ఈ నెల 23వ తారీఖున ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంగాల గంగరాజు ,నాయకులు మచ్చా చందర్రావు పాల్గొన్నారు.

## అడవులు, చెట్లు లేకుంటే మానవ జాతి మనుగడే లేదు - డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మాట్లాడుతూ అడవుల, చెట్ల ప్రాముఖ్యతను ప్రజలకు అర్ధమయ్యే విధంగా చెప్పడమే ఈ రోజు ఉద్దేశం అని తులసి రెడ్డి అన్నారు. అడవులు, చెట్లు లేకపోతే మానవ జాతి మనుగడే లేదన్నారు. చెట్లు మనిషికి అవసరమైన ప్రాణవాయువును ఉత్పత్తి చేస్తాయి. అదే సమయం లో మనుష్యులు వదిలే బొగ్గు పులుసు వాయువును గ్రహిస్తాయి. చెట్లు ఉత్పత్తి చేసే ఆక్సిజన్ ఓజోన్ పొరగా ఏర్పడి సూర్య రష్మి లో వున్న నేల లోహిత కిరణాల నుండి మనిషిని కాపాడుతాయి. అడవులు మానవునికి కాయలు, పండ్లు, విత్తనాలు, కలప, వెదురు, బంక, పూలు, ఔషధాలు ఇస్తాయి. భారతీయ నాగరికత అంతా అడవుల్లోనే పుట్టింది. ఋషులు, మునులు అడవుల్లో తపస్సు చేసి జ్ఞానాన్ని సముపార్జించి భవిష్యత్ తరాలకు అందించారు. త్రేతా యుగంలో సీతా రామ లక్ష్మణులు 4 ఏళ్లు,ద్వాపర యుగంలో పాడవులు 12 ఏళ్లు అడవుల్లో జీవించారు.

మొత్తం భూ భాగంలో 33 శాతం అడవులు వుండాలి, కానీ మన దేశం లో కేవలం 19 శాతం మాత్రమే అడవులు ఉన్నాయి, కాబట్టి అడవుల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వున్న చెట్లను కాపాడుకోవడం అంతకంటే ముఖ్యం. మొక్కలు నాటే కార్యక్రమం, చెట్లను రక్షించే కార్యక్రమం పవిత్ర కార్యక్రమంగా భావించాలని కాంగ్రెస్ శ్రేణులకు తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, సుబ్రమణ్యం, ఉత్తన్న, బద్రి, సాయి, విజయ్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎం పి డీ ఓ వెంగమునిరెడ్డి



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండలం లోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ లో స్వచంద్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో బాగంగా చిటిపాయ దగ్గర జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వెంగమునిరెడ్డి పరిశీలించారు.కార్యక్రమంలో ఇన్చార్జి విస్తరణ అధికారి సురేష్ బాబు, ఏపీఓ హరి, ఈసీ జగన్ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమనాథ్ మృతి..!



ప్రజాభూమి,చంద్రగిరి

చంద్రగిరి మండలంలోని,చిన్నరావామ్మపురం ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు సోమనాథ్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈయనకు కిడ్నిలు చెడిపోవటం తో గత రెండు సంవత్సరాలుగా డయాలసిస్ చేయించుకుటూవున్నరు. నాలుగు రోజుల క్రితం ఆరోగ్యం బాగా క్షీణించటంతో సిమ్స్ ఆస్పత్రిలో చేరారు. వైద్యనికి ఆయన శరీరం స్పందించక తుది శ్వాస విడిచారు.స్విమ్స్ ఆసుపత్రి వద్దకు మండల విద్యాశాఖ అధికారిణి లలిత కుమారి, విద్యాశాఖ అధికారి-2 భాస్కర్ బాబు,రంగంపేట సి ఆర్ సి హెచ్ ఎం మదన్మోహన్,యూటీఎఫ్ నాయకులు మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు చేరుకుని నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన అంత్యక్రియలు అన్నమయ్య జిల్లా లో స్వగ్రామమైన సుండుపల్లెలో శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## పిజిఆర్ఎస్ లో ఫిర్యాదుల పరిష్కారం



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం ఎస్టీ రాజాపురం గ్రామంలో అర్జీదారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శి రామ్నాథ్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలను నాతి బుజ్జి పరిశీలించారు.అర్జీలను పరిష్కరించి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.పిజిఆర్ఎస్ లో నమోదు చేయబడిన ఫిర్యాదుల పరిష్కారంలో అర్జీదారుల సంతృప్త స్థాయి మరియు పరిష్కరించిన విధానాన్ని పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఉద్యోగులు జవాబుదారీతనంతో పనిచేసి,ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వసనీయతను పెంచేందుకు ఈవిధంగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామనాధ్, సిబ్బంది ఉన్నారు.

## ఆదిత్య లో డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ పై వర్క్ షాప్

ప్రజా భూమి గండేపల్లి




గండేపల్లి మండలం సూరంపాలెంలోని గల ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో బి టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు.ఈ వర్కుషాప్ లో భాగంగా హైడ్రో ట్రైబ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సీఈఓ తారుణ్ కే కరణం వారి అధ్వర్యం లో డిజైన్ థింకింగ్ %డ% ఇన్నోవేషన్ పై రెండు రోజుల వర్క్ షాప్ ను నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా తారుణ్ కే కరణం ట్రైనర్ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ డిజైన్ థింకింగ్ ప్రాముఖ్యత గురించి ఆయన విద్యార్థులకు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగు బాగు

### రోడ్లు సుందరమయం ప్రయాణం సుఖమయం

### కొత్తపేట ఎమ్మెల్యే నియోజకవర్గ రోడ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజా భూమి ప్రతినిధి కొత్త పేట




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లన్నీ బాగుపడ్డాయని కొత్తపేట సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుబ్బల మూర్తి అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రోడ్లపై ప్రత్యేక దృష్టి నిలిపి మరమ్మతులు చేపట్టారని. గ్రామాలలో సిమెంట్ రోడ్లు ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆర్ %డ% బి రోడ్లపై నూతనంగా రోడ్లు నిర్మిస్తున్నారు.పలు కొత్త రోడ్లకు శంకుస్థాపన చేశారు. పూర్తిగా పాడైన రోడ్లను కొత్త రోడ్లు గాను అక్కడక్కడ గుంతలు ఏర్పడిన రోడ్లను గుంతలు పూడ్చి పాడైనచోట్ల నూతనంగా రోడ్లు వేశారు. దీంతో నియోజకవర్గంలో రోడ్లన్నీ సుందరమయంగా తయారు చేశారని సుఖవంతమైన ప్రయాణం రోడ్లపై జరుగుతుందని గుబ్బల మూర్తి అన్నారు.గత ప్రభుత్వంలో పెద్ద పెద్ద గుంతలతో రోడ్లపై ప్రయాణం చేయలేని దుస్థితి దాపురించింది. రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకయాతన పడేవారు. ఉదాహరణకు రావులపాలెం నుండి అమలాపురం వెళ్ళుటకు 45 నిమిషాలు పట్టవలసిన సమయం రెండు గంటల పైనే పట్టేది.రోడ్ల ప్రమాద బారినపడి అనేకమంది ఆసుపత్రి పాలయ్యారు. కొంతమంది మరణించారు. ప్రమాదం జరిగిన లేదా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే సమయం మించిపోయి ప్రమాదం అంచుల్లోకి చేరిన వారు ఉన్నారు..అటువంటి పరిస్థితుల్లో రోడ్లు కోసం పెద్ద ఉద్యమాలే జరిగాయి. అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్ల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశారు.జనసేన బిజెపి ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలే చేపట్టారు. ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు రోడ్లపై వరి నాట్లు నాటారు. చెరువులుగా ఏర్పడిన గుంతలలో పడవ ప్రయాణం చేస్తూ విన్నుత రీతిలో నిరసన తెలియజేశారు.ప్రతిపక్ష పార్టీ ఉద్యమానికి తలవొగ్గి అప్పటి ప్రభుత్వం కొన్ని రోడ్లు వేశారు.అభివృద్ధిలో రోడ్లు కూడా భాగస్వామ్యం అనే ఆలోచనతోనే ఎప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు రోడ్లకు ప్రాధాన్యతిచ్చి రోడ్లకు నిధులు కేటాయిస్తారన్నారు..ఎన్డీఏ ప్రభుత్వంలో రోడ్లు బాగుంటాయనేది ప్రజల నమ్మకం. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అడగకుండానే కూటమి ప్రభుత్వంలో రోడ్లు నిర్మిస్తున్నారు. రోడ్లపై ప్రయాణం నరకయాతనకు విముక్తి కలిగి ప్రయాణికులు సుఖవంతమైన ప్రయాణం చేస్తున్నారు.రోడ్లు ఎక్కడికక్కడ బాగుపడడంతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారు.ప్రజల అవసరాలను గుర్తించి అడగకుండానే చేసేది మంచి ప్రభుత్వం. రాష్ట్రంలో మంచి ప్రభుత్వ నడుస్తుందని ప్రజలు అనుకుంటూన్నారు.

## భూ పోరాటానికి కదలిన ఎర్రదండు-వేలాదిమంది పేదలతో 72 ఎకరాలలో సిపిఐ భూ ఆక్రమణ -పోరాటం

### -ఈ భూమి కబ్జాపై పవన్ కళ్యాణ్ మాట్లాడాలి
### -పవన్ కళ్యాణ్ కు లేఖ రాస్తా ంవెన్యూ మంత్రిని కలుస్తాం
### -ఈ స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు - ఇచ్చేవరకు పోరాటం ఆగదు సిపిఐ -రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం యు, కొత్తపల్లి మండలం కొమరగిరి లేఔట్ 72 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేస్తున్నారని ఇది ఇళ్ల స్థలాల కొరకు కొన్న భూమి కాబట్టి ఇళ్ల స్థలాలకే కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు శుక్రవారం ఉదయం సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమంది గ్రామీణ పేదలకు సబ్జాకు గురవుతున్న 72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని భూ పోరాటం నిర్వహించారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ వస్తున్నారని తెలియడంతో ఆ భూమిలో ఉన్న భూ కబ్జాదారులు పనిముట్లను పట్టుకొని పారిపోయారు. అనంతరం ఆ స్థలంలో ముగ్గులు వేసి ప్లాట్లు విభజించుకున్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేతుల మీదగా ముగ్గులతో హద్దులు వేసి మక్కులు వేశారు ఈ అనంతరం జరిగిన సభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న

కే రామకృష్ణ మాట్లాడుతూ ఆనాటి వైయస్ జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాల కొరకు కొమరగిరి పేజ్ టు 72 ఎకరాలు రైతులు వద్ద నుండి 32 కోట్లు వెచ్చించి భూమి కొనదని ఎన్నికల అనంతరం ఈ భూమిపై భూ కబ్జాదారుల కన్ను పడిందని ఆయన అన్నారు అందులో భాగంగా 42 ఎకరాల భూమిని అక్రమంగా సాగు చేస్తూ అనుభవిస్తున్నారని దీనిపై రెవెన్యూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆయన విమర్శించారు కొమరగిరి విఆర్వోలు భూకబ్జాదారులకు సాయం చేస్తున్నారని ఆయన అన్నారు గత నాలుగు నెలలుగా సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో పేదలకు మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని దసల వారి పోరాటాలు నిర్వహించిందని కొన్ని భూములలో భూపోరాట నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు ఈ పేదల భూమిపై ఇప్పటికే ముఖ్యమంత్రిని రెవెన్యూ శాఖ మంత్రిని కలుస్తామని ఈ కొమరగిరి భూ విషయంపై త్వరలో రెవెన్యూ శాఖ మంత్రి కలుస్తామని జనసేన అధినేత ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ గారికి లేఖ రాస్తానని ఆయన తెలిపారు అప్పటికి ప్రభుత్వం త ఈ పేద ప్రజలకు ఈ భూమిలో స్థలాలు ఇవ్వకపోతే మరొకసారి ఇక్కడే మేమే వచ్చి స్థలాలు పంపకాలు చేస్తామని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు దరఖాస్తులు రాసిందని తాసిల్దార్ ఆర్డీవోకు వినతుల అందజేసిందని అయినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని వారం రోజుల కల్లా సర్వే చేసి ఈ పేదలకు భూమి పంచకపోతే తాడోపేడో తేలుస్తామని డేగ ప్రభాకర్ పిలుపునిచ్చారు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సాగు భూములు పంపిణీ చేయాలని వంద సంవత్సరాలుగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం పనిచేస్తుందని ఈ రాష్ట్రంలో వేలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేసిందని ఆయన గుర్తు చేశారు కొమరగిరి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ భూమి పంచేవరకు సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మీకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు అధ్యక్షత వహించిన తాటిపాక మధు మాట్లాడుతూ 72 ఎకరాలను ఆక్రమించుకుని లబ్ధి పొందాలని చూస్తున్న భూ కబ్జాదారులకు వెంటనే భూమిని వదిలి వెళ్ళకపోతే సిపిఐ ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నారు

సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ మాట్లాడుతూ కాకినాడ జిల్లా కలెక్టర్ వెంటనే పవన్ కళ్యాణ్ తో మాట్లాడి పవన్ కళ్యాణ్ కొమరగిరి ప్రాంతాన్ని పర్యటించి ఈ పేదలందరికీ న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు సిపిఐ పిఠాపురం కార్యదర్శి శాఖ రామకృష్ణ వందన సమర్పణ చేస్తూ పిఠాపురం నియోజకవర్గంలో చాలామంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సొంతిల్లు లేక ఆర్థికంగా సతమతమవుతున్నారని వారందరికీ సిపిఐ అండగా ఉంటుందని ఇంకా ఇల్ స్థలాలు రాస్తామని త్వరలో మరో మూడు ప్రాంతాలలో భూ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని శాఖ రామకృష్ణ తెలిపారు

అనంతరం యు కొత్తపల్లి డిప్యూటీ తాసిల్దార్ స్థలానికి విచ్చేసి 1400 మంది దరఖాస్తులను కే రామకృష్ణ చేతుల మీదుగా స్వీకరించారు

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, కేశవరపు అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ ఏ భవాని , సమాచార హక్కుల వేదిక నాయకులు బల్ల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ మేడిశెట్టి వీరబాబు, తూర్పుగోదావరి జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్, ఏఐవైఎఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు, ఏఐవైఎఫ్ బాబి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేతా గోవిందు, వాసంశెట్టి గురవయ్య, మేడిశెట్టి శీను, కొమరగిరి వార్డ్ మెంబర్స్ కొప్పిశెట్టి త్రిమూర్తులు, శాఖ ఝాన్సీ, రాజకీయ పార్టీలతీతంగా సర్పంచులు ఎంపీటీసీలు హాజరయ్యారు.

## శ్రీశ్రీశ్రీ అవధూత నారాయణరెడ్డి యోగీంద్ర స్వాముల వారి 111వ ఆరాధన మహోత్సవములు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం





బ్రహ్మంగారి మఠం తెలుగుగంగ ప్రాజెక్టు సమీపాన వెలసిన అవధూత శ్రీ శ్రీ శ్రీ నారాయణరెడ్డి స్వాములవారి ఆరాధన మహోత్సవాలు బుధవారం నుండి 25-03-2025 మంగళవారం వరకు విష్ణు సహస్ర నామము లలితా సహస్రనామము, భగవద్గీత సారాయణం మరియు సుపరివార్ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ శ్రీనివాసనంద స్వామిజీ వారి పర్యవేక్షణంలో మహా గాయత్రి యజ్ఞము ఏర్పాటు చేయడమైనది. బుధవారము రాత్రి 8 గం?ల నుండి వీరబ్రహ్మేంద్రనగర్ రామాలయం నుండి ఓబులరాజుపల్లె రామాలయం నుండి జెండా మెరవణి. శ్రీనారాయణ స్వామి వారి సన్నిధానమున రాత్రి గం"10:00 లనుండి హరికథా గాన ప్రవీణ, హరికథా భారతి, హరికథా చూడామణి, అనర్గల కంఠామృత, శ్రీమతి సప్పా భారతి భాగవతారిణి ఏలూరు వారిచే గొప్ప హరికథా కార్యక్రమము కలదు. 7-03-2025 తేది గురువారము శ్రీస్వామి వారికి గజవహన సేవ మహానివేదన.అలాగెబద్వేలు నుండి బి. మఠం శ్రీనారాయణస్వామి వారి గుడికి బస్సు సౌకర్యం కలదు అనిశ్రీ బొమ్మ శివనారాయణ రెడ్డి, చైర్మన్ శ్రీ అవధూత నారాయణరెడ్డి స్వామి వారి మఠం ట్రస్టు సభ్యులు తెలియచేసారు...

## ప్రగతి లో టోస్ట్మాస్టర్స్ ఇంటర్నేషనల్ ఏరియా ఐ-1 కాంటెస్ట్

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో టోస్ట్ మాస్టర్స్ ఇంటర్ నేషనల్ ఏరియా ఐ-1 కాంటెస్టలో భాగంగా ఇంటర్నేషనల్ స్పీచ్ కాంటెస్ట్ మరియు టేబుల్ టాపిక్ కాంటెస్ట్ లు నిర్వహించారని, ఈ కార్యక్రమానికి టోస్ట్మస్టర్స్ పి సాయి చరణ్ సింగ్, ఎన్ దత్త సాయిరాం, కుమారి కెఎల్ఎల్ అమృత,సాయి కృష్ణ,కొంత మంది ప్రముఖులు విచ్చేసారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ టోస్ట్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ కాంటెస్టలో పాల్గొని విజేతలైన విద్యార్థులు డివిజనల్ లెవెల్కి అర్హత సాధిస్తారని వీటిలో పాల్గొడానికి తమ సమీప కళాశాలలైన ఎస్ఆర్కె.ఆర్ శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజ్, కైట్ కాలేజీల నుండి విద్యార్థులు విచ్చేసారని తెలియజేసారు.ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు స్పీకింగ్ స్కిల్స్ ను మెరుగుపరుచుకుంటూ,ఆత్మ విశ్వాసంతో విజయాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించుకునే అవకాశాన్ని కలుగజేసిన కళాశాల యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం వి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి నరేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగంపర్తి లో శ్రీవాసవి కన్య కాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులు వంకాయల పాటి సాయి, చిట్టి బాబుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అలాగే స్థానికంగా ఉన్న శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు, లలితా మహిళా మండలి సభ్యులు సంయుక్తంగా లలితా సహస్రనామం, విష్ణు సహస్రనామం తదితర భగవత్ పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి తాళ్లూరి గొల్లాజిరావు, ఊర నానాజీ దంపతులు గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలిచారు.

## రాష్ట్ర ఎంపిపి ల సమాఖ్య అధ్యక్షులు మేకల హనుమంతరావు కృషి అభినందనీయం

### కాకినాడ జిల్లా ఎంపిపిల సమాఖ్య అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్ర ఎంపీపీ లు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీ కృష్ణతేజ తో సమావేశపరిచి సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మండల ప్రజాపరిషత్ లకు కేవలం 3 లక్షల రూపాయిల గా ఉన్న పరిపాలనా అనుమతిని 10 లక్షల రూపాయిలకు పెంచుటకు అనుమతి ని పెంచేందుకు కృషి చేసిన రాష్ట్ర ఎంపీపీ ల సమాఖ్య అధ్యక్షులు మేకల హనుమంతరావు కృషి అభినందనీయం మని ఏలేశ్వరం ఎంపీపీ, కాకినాడ జిల్లా ఎంపీపీ ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి)శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాక రాష్టం లో మండల ప్రజా పరిషత్ లకు ప్రతీ ఆర్థిక సంవత్సరనికి కేవలం మూడు లక్షలతో పూర్తి గా ఎటూ సరిపోని నిధులతూ అనేక ఇబ్బదులు ఎదుర్కొనేవాలం అన్నారు.ఇప్పుడు ఎం పి పి ల రాష్ట్ర సమాఖ్య అధ్యక్షులు మేకల హనుమంతరావు కృషి తో పది లక్షలకు ప్రభుత్వం పెంచడం ఎంతో సంతోషం గా ఉండటమే కాక హర్షనీయమని కాకినాడ జిల్లా మండల ప్రజా పరిషత్ సమాఖ్య అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి అన్నారు. దీనికి కృత్షతగా నరసింహ మూర్తి స్వయంగా అమరావతి వెళ్ళి రాష్ట్ర ఎం పి పి ల సమాఖ్య అధ్యక్షులు మేకలకు చిరు సత్కారం గా శాలువా కప్పి పూల దండ వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో కాకినాడ కి చెందిన పలువురు ఎం పి పి లు ఆయన తోపాటు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నవరం సత్య దేవుని దర్శనానికి బయలుదేరిన మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్

ప్రజా భూమి జగ్గంపేట



అన్నవరం సత్యదేవుని దర్శనానికి ఆగారు, ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల ఆంజనేయులు గారు. 30 మంది సభ్యులు కాలినడకని వెళుతూ గురువారం రాత్రి 9 గంటలకు జగ్గంపేట గ్రామం చేరుకోవడం జరిగింది. వారందరికీ ఘన స్వాగతం పలికి సాలువాలు పూలమాలతో సత్కరించి అన్నవరం సత్యనారాయణ స్వామి వారి దర్శనం శోభాయమానంగా జరగాలని కోరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

## ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సోమిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు


ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ఓటమి ప్రభుత్వం ఒక ఎమ్మెల్సీ సీటును కేటాయించుగా దానికి రాజమహేంద్రవరం చెందిన సోము వీర్రాజు పే రెండు ప్రతిపాదించి ఎమ్మెల్సీ ఎన్నికలలో నిలబెట్టారు. ఎమ్మెల్సీ గా సోము వీర్రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనందున బీజేపీ ప్రత్తిపాడు నియోజకవర్గం కన్వీనర్ శింగిలిదేవి సత్తిరాజు, ఏలేశ్వరం పట్టణ బీజేపీ నాయకులు గొల్లపూడి సత్యనారాయణ శుక్రవారం రాజమహేంద్రవరం వెళ్లి సోము వీర్రాజు ని కలసి ఆయన కి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీకి ఒక ఎమ్మెల్సీ సీటు కేటాయించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సింగిల్ దేవి సత్తిరాజును గొల్లపూడి సత్యనారాయణ ను ఈ సందర్భంగా అభినందించారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం నారాయణ దత్త

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం లో ప్రసిద్ధిగాంచిన స్వయంభు శ్రీ శ్రీపాద శ్రీ వల్లభ శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ప్రియ భక్తుడు అయినశ్రీ నారాయణ దత్త శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం బయలుదేరి ఈరోజు కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శనం భాగ్యం కలగాలని తిరుమల అలిపిరి వద్ద నుండి శ్రీవారి సన్నిధి వరకు దత్తాత్రేయ స్వామి వారికి ప్రీతికరమైన కాషాయ వస్త్రాన్ని ధరించి గురునామ స్వరంతో హరినామ స్వరంతో మెట్లు మార్గమున నడుస్తు వెళ్లారు.

## ఆర్ అండ్ బి శాఖ మంత్రి దృష్టికి జగ్గంపేట రోడ్ల సమస్యలు:జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



రాష్ట్ర సచివాలయంలోని ఆర్ & బీ శాఖ మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని గురువారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఏపీ రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెలిఆర్ అండ్ బి శాఖ మంత్రి దృష్టికి జగ్గంపేట రోడ్ల సమస్యలుజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూరాష్ట్ర సచివాలయంలోని ఆర్ %డ% బీ శాఖ మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని గురువారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఏపీ రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు.ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి %-% సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.తన దృష్టికి తీసుకు వచ్చిన అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.ల్యే జ్యోతుల నెహ్రూ..
తన దృష్టికి తీసుకు వచ్చిన అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

## దేశంలో న్యాయవాదులకు రక్షణ చట్టం కోసం నేషనల్ ప్రొటెస్ట్ డే కోసం

### ఐలాజ్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు లో న్యాయవాదులు నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు.




దేశంలో న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐలజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్తిపాడు కోర్టువద్ద న్యాయవాదులు నిరసన నిర్వహించారు. ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్(ఐలాజ్) ఒకరోజు దేశవ్యాప్త పిలుపు మేరకు మార్చి 21 న దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టం కోసం నేషనల్ ప్రొటెస్ట్ డే ను నిర్వహించడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా పాల్గొన్న ఐలాజ్ నాయకులు మాట్లాడుతూ రాజకీయ కేసులు, మానవ హక్కుల కేసులు వాదిస్తున్న న్యాయవాదుల పైన ఇటీవల దాడులు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. సంఘ విద్రోహశక్తుల నుండి, పోలీసుల నుండి, ముఠాల నుండి న్యాయవాదులపై మూకుమ్మడి దాడులు పొంచి ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో ఈ దాడులు మరింత ఎక్కువ అయ్యాయని, ఇటువంటి దాడులను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్ – కర్ణాటక వంటి రాష్ట్రాల్లో రూపొందించినట్టుగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని, న్యాయవాదుల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ , రాష్ట్ర కోశాధికారి అవసరాల దేవి ,ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు ,సీనియర్ న్యాయవాది బండారు నరసింహారావు, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి పలివెల నాగేంద్ర రాజు, ఐలాజ్ నాయకులు జోగాప్రసాద్ ,జిగటాల కిషోర్ ,న్యాయవాద గుమస్తాలు చండిక బాబీ ,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి రావు పేట శివాలయానికి ధూప దీప నైవేద్యం పథకం ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఆలయ శాసవస్త్రంతో ఘనంగా సత్కరించిన గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం కమిటీ సభ్యులు అర్చకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలాద్రి రావు పేటలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం కు ధూప దీప నైవేద్యం పథకంలోకి ఈ ఆలయాన్ని చేర్చేందుకు విశేష కృషి చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ప్రతినెల 10,000 ఈ స్కీమ్ లో ఆలయానికి నిధులు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి జీవో రావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లైన్ డాక్టర్ నక్క సత్యనారాయణ, మాజీ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు బొడ్డు సత్తిరాజు, ఆలయ అర్చకులు చంద్రమౌళి రాజీవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ మేరా దోస్త్..యనమల చంద్రబాబు ఆత్మీయత

ప్రజా భూమి తుని



ఔనవునూ వారిద్దరూ ఒక్కటే. చిలవులను పలవులు చేసి చూసే వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలుగు దేశం సిద్ధాంత కర్త యనమల కలయిక దిమ్మతిరిగి పోవడం ఖాయం.ఇద్దరు నేతల మధ్య అంతర్లీనంగా ఉన్న మైత్రీ బంధం చూసి అసూయపడేవారికి యనమల, చంద్రబాబు చెక్ పెట్టేరనడానికి బడ్జెట్ సమావేశాలు అనంతరం జరిగిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సాంస్కృతిక విభావరికి చంద్రబాబు,యనమల చిరునవ్వులు చిందిస్తూ హాజరు కావడం ప్రత్యర్థులకు మింగుడు పడకపోవచ్చుకాని తెలుగు దేశంపార్టీ విదేశీయులకు ఇది సంబరంగా ఆస్వాదించారు. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే చంద్రబాబు పార్టీ ప్రధాన కార్యదర్శిగా యనమల కార్యదర్శి హొదాలో తెలుగు దేశంపార్టీకి మార్గదర్శకులుగా వ్యవహరించారు.పార్టీకి ఎదురైన గడ్డు పరిస్థితుల నుంచి విజయం పథంలో నడిపించడం వీరి కృషి అజరామరం.అప్పుడు తొడిగిన స్నేహం బంధంలో ఎలాంటి అరమరకలు, అపోహలకు తావులేకుండా అప్రహితంగా కొనసాగుతూనే వస్తుంది.సమకాలీన రాజకీయాలు నేర్పే యనమల పార్టీకి యువరక్తాన్ని నింపాలని మార్గనిర్దేశం చేసిన యనమల వ్యూహ ప్రకారమే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ యువనాయకత్వాన్ని తట్టి లేపారు.పాత తరానికి ఆదర్శంగా ఉండాలన్న ఉద్దేశంతో యువనాయకత్వం ముందుకు కదలాలంటే పాతతరం ఓ అడుగు వెనక ఉండాలన్న ఉద్దేశ్యంతో యనమల ఉంటే ఇదే సమయంలో విపక్షం దాని అనుకూల మీడియా విలువలను పలవలను గా చూపించే అసత్య కథనాలను వండి మార్చారు.కొన్ని గంటల క్రితం చంద్రబాబు యనమల కలయిక తెలుసుకున్న ప్రత్యర్థులు తమఆశలపై నీళ్ల చల్లారడంతో నీరుకారిపోయారు.మరి తెలుగు దేశం శ్రేణులు ఇది సంబరంగా భావిస్తున్నారు

## డ్రైవర్లకు అవగాహన సదస్సు

ప్రజా భూమి జగ్గంపేట





ప్రైవేటు పాఠశాలల వాహనాలను నడిపే డ్రైవర్లకు శుక్రవారం జగ్గంపేట ఎంఈఓ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎస్సై ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సు, తప్పనిసరిగా ఉండాలన్నారు", ఈ ను నాలుగు సర్టిఫికెట్లు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు: ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారి ఆర్ స్వామి మాట్లాడుతూ పాఠశాల సమయం మించిపోతుందని అతివేగంగా వాహనాలు నడపరాదన్నారు, ఆ విధంగా వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగితే తక్షణమే డ్రైవర్లను అరెస్టు చేసి విచారణ జరపటం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## గోవిందపురంలో సిపిఐ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహాసభ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండల మహాసభ గోవిందపురంలో జరిగింది ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎన్నిక అయ్యన కమిటీ కి జక్కంపూడి రాజు కార్యదర్శిగా 11 మంది కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ రావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయడంలో విపులమైన అయిందని అది ఇచ్చినటువంటి వాగ్దానాలకు కట్టుబడి లేకుండా కార్పొరేట్ కంపెనీలకు అది అనేక రాయితీలను కల్పిస్తుందని ప్రజలపై అనేక ఆర్థిక భారాలను మోపుతున్నారని సమాజంలో ఉన్నటువంటి అసమానతలను మరింతగా పెంచుతున్నారని వ్యవసాయ కూలీలకు పనులు లేక వలసలు పోతున్నారని కులాల గణన ప్రకారం చెయ్యాల్సి నా బిల్లు లను రాజకీయ ప్రయోజనాల కోసమే చెస్తున్నారు అని అన్నారు. ఈ కమిటీ జగ్గంపేట నియోజకవర్గ స్థాయిలో అనేక పోరాటాలను భూమి పోరాటాలు వ్యవసాయ కూలీ పోరాటాలు జాతి ఉపాధి హామీ పోరాటాలు సాంఘిక అణిచివేత లకు వ్యతిరేకిస్తూ పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు ఈ సమావేశంలో జక్కంపూడి రాజు నాగులపల్లి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు మనవడు ధృవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామపంచాయతీ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు ముద్దుల మనవడు,గుడాల తేజ,సింధు దంపతుల గారాల కుమారుడు ధృవాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలు ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో గుడాల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబుకి వివాదరహితులగా పేరు ప్రఖ్యాతులు ఉండడంతో చిన్నారి ధృవాన్ష్ ని పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకు అతీతంగా విచ్చేసి ఆశీర్వదించారు.జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ధృవాన్ష్ కి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.చిన్నారి ధృవాన్ష్ ని మాజీ మంత్రి,వైసిపి నేత ముద్రగడ పద్మనాభం,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,ఎంపీపీ తోట రవి,జడ్పీటీసీ తోట గాంధీ, బస్వా వీరబాబు, నాయకులు తోట నవీన్,తోట బాబా,జీను మణిబాబు,ఎస్వీఎస్ అప్పలరాజు,మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు,భూపాలపల్లం ప్రసాద్,తూము కుమార్,కుర్ల చినబాబు,కాళ్ళ వెంకటేష్,నీలం శ్రీను,కొల్లా సూరిబాబు,మాదిరెడ్డి సూరిబాబు,ఆళ్ల నానాజీ, ఆళ్ళ శ్రీమన్నారాయణ,ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం,మండల వివిధ శాఖల అధికారులు,గుడాల వారి కుటుంబ సభ్యులు చిన్నారి ధృవాన్ష్ ని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులకు సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు పసందైన విందు ఏర్పాటు చేశారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,


# విద్యా విజ్ఞాన అధ్యయన విహార యాత్ర ప్రారంభం

ప్రజాభూమి అమలాపురం




డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ కోనసీమ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల విద్యా విజ్ఞాన అధ్యయన విహార యాత్ర బస్సులను స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవా రం జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ విహారయాత్ర ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు సాగుతుంది. 8 ,9 తరగ తుల కు చెందిన 131 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులతో బయలు దేరింది విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విజ్ఞానాన్ని పెంపొందిం చేందుకు ఈ విజ్ఞాన అధ్య యన యాత్రను రూపొంది నట్టు డిఇఓ షేక్ సలీం బాషా అన్నారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు తిరు పతి లోని ఐఐటీ తిరుపతి, రీజినల్ సైన్స్ సెంటర్, తిరు పతి జూలాజికల్ గార్డెన్, చంద్రగిరి కోట వంటి ప్రముఖ విద్యా, శాస్త్ర, సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించ నున్నారన్నారు. అనంతరం జిల్లాలోని కోరింగ అభయా రణ్యాన్ని పరిశీ లించనున్నా రన్నారు. ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన, ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను టెక్నాలజీ అభివృద్ధి వంటి అంశాలపై సం పూర్ణమైన అవగాహన పెంపొందించేలా రూపొందిం చబడిందన్నారు. ఈ కార్యక్రమంలో సలీం భాష, ఉప విద్యాశాఖ అధికారులు జి సూర్య ప్రకా శం, సుబ్రహ్మణ్యం, ఎంఈ ఓలు జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కులవృత్తి పనిముట్లపై అవగాహన





ప్రజాభూమి, కాజులూరు.

ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఆదరణ-3 ద్వారా బీసీ కుల వృత్తిదార్లు వినియోగించే పని ముట్లుపై అవగాహన సదస్సు నిర్వహించారు .ఈమేరకు కాజంలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం బీసీ కుల వృత్తి సంఘాల పెద్దలతో ఆదరణ-3ప్రోగ్రాంలో ఆయా వృత్తులకు అవసరమైన పనిముట్లు వివరాలు సేకరించారు . మండల పరిషత్ అధ్యక్షురాలు మాతా భారతి, ఎంపిడివో జె.రాంబాబు సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిధిలో సుమారు 100 మంది ఆయా వృత్తి సంఘాల నాయకులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయాకులాల కుల వృత్తుల పనిముట్లు ఏమి అవసరమో,ఏమి కావాలో తెలుసుకొని వాటి యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కుల వృత్తుల ద్వారా జీవనోపాది కలిగించుటకు అవగాహన కల్పించడం జరిగింది..

# అమలాపురం లో మెడికల్ షాపుల్లో తనిఖీలు

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న తనిఖీలో భాగంగా అమలాపురం లొ మెడికల్ షాపులపై విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ డ్రగ్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అనాధికార మందుల వివరాలు బిల్లులు క్షుణ్ణంగా పరిశీలించారు. మెడికల్ షాపుల్లో వైద్యాధికారుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చి రించారు. శ్యాంపిల్స్ మందులు అమ్మినా చర్యలు తీసుకుంటామన్నారు. మందులు ఎక్కువ రేటుకు అమ్మిన చర్యలు తప్పవన్నారుఒకే సమయంలో రాష్ట్రం అంత టా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టిన ట్టు అధికారులు వివరించారు.

# ఏరియా ఆసుపత్రిలో వృద్ధుడుకు అరుదైన శస్త్ర చికిత్స.








ప్రజాభూమి రామచంద్రపురం .

రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో 70 ఏళ్ల ఒక వృద్ధుడు మోకాలిపై ఏర్పడిన భారీ కంతేను సుమారు రెండు గంటలపాటు శస్త్ర చికిత్స చేసి తొ తొలగించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్, మరో సర్జన్ కళ్యాణ్ బాబు, విజయవంతంగా పూర్తి చేశారు. ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన చెల్లుబోయిన సత్యనారాయణ (70) గత కొద్ది కాలంగా అతని కుడికాలు మోకాలుపై చిన్న కనితిగా బయలుదేరిన కనితి భారీ స్థాయిలో పెరిగిపోవడంతో శుక్రవారం ఈ శస్త్ర చికిత్స చేశారు. ఈ చికిత్స విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ ప్రవీణ్ ను కళ్యాణ్ బాబులను ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన పలువురు విషయం తెలుసుకుని అభినందించారు .భవిష్యత్తులో ఇలాంటి శస్త్ర చికిత్సలను ఎక్కడకు రిఫర్ చేయకుండా ఇక్కడ ఏరియా ఆసుపత్రిలోనే చేయాలని పలువురు ఈసందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మోకాలు నుండి తొలగించిన కంతేను పరీక్షలు నిమిత్తం పంపడం జరుగుతుందని ఆ పరీక్షల్లో ఏ రకమైన వ్యాదికి చెందినదనే విషయం తేలనుందని తెలిపారు.

# ఆర్వో ప్యూరిఫైయర్ ని ప్రారంభించిన జిల్లా జడ్జి

ప్రజాభూమి, రామచంద్రపురం.

స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ప్రాంగణంలో శుక్రవారం 13వ ఎడిషనల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎం. శంకర్రావు ఆర్వో ప్యూరిఫైయర్ ప్రారంభించారు. కక్షిదారుల దాహార్తిని తీర్చేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ అరుణ సౌజన్యంతో ఈ ప్యూరిఫైయర్ ని ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు తీవ్రమవుతున్న సందర్భంగా కోర్టు ప్రాంగణంలో మంచినీటి సదుపాయాన్ని కల్పించడం పట్ల కక్షి దారులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, సాయి ప్రసాద్ వాడ్రేవు ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, జూనియర్ల ప్రతినిధి పిల్లా పృధ్వి, ఎన్.వి.శేషు కుమార్, మూడు కోర్టల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# పర్యావరణ సుస్థిరాభివృద్ధికి పాటుపడదాం: నేషనల్ సెమినార్ లో వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




అడవిని అక్షరాన్ని కలిపి నాటానని, అడవిలో అక్షర సేద్యం చేస్తూ వచ్చానని, వాటి వృద్ధిని చూసానని ఇటువంటి స్థిరమైన వృద్ధే సుస్థిరాభివృద్ధి అని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో రెండు రోజుల నేషనల్ సెమినార్ ను నిర్వహించారు. "పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిరాభివృద్ధిపై ఎకోప్రెన్యూర్షిప్ ప్రభావం" అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి సెమినార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కాలుష్యం, అటవీ నిర్మూలన మరియు సహజ వనరుల క్షీణతపై పెరుగుతున్న ఆందోళనల కారణంగా 1960లు మరియు 1970లలో ఆధునిక పర్యావరణ ఉద్యమం ఊపందుకుందన్నారు. పర్యావరణవాదం యొక్క మొదటి తరంగం మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవశ్యకతను రేకెత్తించిందని, పర్యావరణ సమస్యలను పరిష్కరించడమే కాకుండా స్థిరమైన పద్ధతులకు దారితీసే గ్రీన్ వ్యాపారాలను సృష్టించడంపై దృష్టి సారించే ఎకోప్రెన్యూర్లు - వ్యవస్థాపకుల ఆవిర్భావానికి పునాది పడిందన్నారు. విశ్రాంత ఆచార్యులు పి.సుబ్బారావు మాట్లాడుతూ ఎకోప్రెన్యూర్షిప్ మరియు ఎంట్రప్రెన్యూర్షిప్ మధ్య వ్యత్యాసాలను తెలియజేశారు. నేడు వేగంగా ముందుకు సాగుతున్న కాలంలో పర్యావరణ పరిరక్షణకు ఎకోప్రెన్యూర్షిప్ ప్రధాన శక్తిగా పరిణామం చెందిందని అన్నారు. ఎకోప్రెన్యూర్లు ముందుచూపుతో కూడిన విధానాలతో, మనం ఎదుర్కొంటున్న నిజమైన సవాళ్లను - పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలు, జీవవైవిధ్య నష్టం, నీటి కొరత మరియు ప్లాస్టిక్ కాలుష్యం పరిష్కారమవుతాయని అన్నారు. శక్తి, వ్యవసాయం, నిర్మాణం మరియు రవాణా వంటి పరిశ్రమల భవిష్యత్తును రూపొందించడంలో ఎకోప్రెన్యూర్షిప్ లు కీలక పాత్రను పోషిస్తున్నారని చెప్పారు. వర్ధమాన పారిశ్రామికవేత్త సౌజన్య మాట్లాడుతూ పర్యావరణహితమైన వ్యాపారాలు, పరిశ్రమలు ఉండాలని అప్పుడే భావి తరాలకు చక్కని పర్యావరణం అవుతుందన్నారు. తరువాత వర్ధమాన పారిశ్రామికవేత్తలు సౌజన్య, ఎ.బిందు, కె.లావణ్య, పి.నిరీష లను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం సెమినార్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రొడక్ట్స్ స్టాల్స్ ను వీసీ సందర్శించిన నిర్వాహకులను అభినందించారు. అనంతరం సెమినార్ కు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ ఆచార్య పి.ఉమమహేశ్వరిదేవి, ఆచార్య ఎన్.ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గేటు తీయలేదని మహిళా కానిస్టేబుల్ పై టీచర్ ఆగ్రహం!

## కాజులూరు పరీక్షా కేంద్రం వద్ద ఘటన.

ప్రజాభూమి, కాజులూరు.



పరీక్షా కేంద్రం నందు గేటు తీయలేదని అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ పై అదే స్కూల్లో పనిచేసే ఒక టీచర్ ఆగ్రహం వ్యక్తం చేసి తన జులం చూపించిన ఘటన మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరిక్షా కేంద్ర నందు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిబంధనల మేరకు 12:45 వరకు స్వెడ్ మినహా ఎవరొచ్చినా పరీక్ష కేంద్రానికి సంబంధించి మెయిన్ గేటు తీయకూడదు,లోపలికి వెళ్ళేందుకు వీల్లేదనే ఖచ్చితమైన నిబంధనలు ఉన్నాయి. ఇందుకోసం ఆయాచోట్ల పోలీస్ సిబ్బందిని నియమిస్తారు. ఈ తరుణంలో కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేసే ఒక టీచర్ 12 .30 నిమిషాలకు అక్కడికి చేరుకుని గేటు తీయమని అడగడం జరిగింది.దీంతో విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ జి.సుచింద్ర గేటు వద్దకు వచ్చి 12:45 వరకు ఆగాలని సూచించారు. దీంతో గేటు తీయమని కోరిన టీచర్ టైం అయ్యే వరకు అక్కడే వేచి ఉండి గేటు తీసిన తర్వాత నేను ఎవరో తెలుసా? నేను ఇక్కడ హెచ్ ఎం అని మహిళా కానిస్టేబుల్ సుచింద్రపై ఊగిపోతూ ఆగ్రహం వ్యక్తం చేసి జులం చూపించాడు. దీంతో మహిళా కానిస్టేబులు అతని ప్రవర్తన పై అసహనం వ్యక్తం చేసి నిశ్చయరాలై ఉండిపోయింది. ఇదంతా గమనిస్తున్న ఈ ఘటన అక్కడే ఉన్న పలువురు స్థానికుల విలేకరుల దృష్టిలో పడింది. మరి ఒక హెచ్ఎం అంటూ తన కేడర్ ని చెప్పి మరీ ఆమెపై ఇలా దురుసుగా ప్రవర్తించడం మాట ఎలా ఉన్నా పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ నిబంధనలు ఆసీనియర్ ఉపాధ్యాయునికి తెలియక పోవడం హాస్యాస్పదమే. అయినా ఆ ఉపాధ్యాయుడు అక్కడ హెచ్ఎం కాదని ఇక్కడ కాజులూరులో హెచ్ఎం గా పనిచేస్తున్న పంపన కృష్ణమూర్తి పదవ తరగతి పరీక్షల్లో మరొక కేంద్రానికి సి ఎస్ గా వెళ్లినట్లు తెలిసింది.

# ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడే సూచనలు సలహాలు: డి ఆర్ ఓ ఎన్. రాజకుమారి

ప్రజాభూమి అమలాపురం



ఓటరు జాబితా సవరణ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధ నలకు లోబడి రాజకీయ పార్టీల నాయకులనుండి సూచనలు సలహాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ రాజకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరర కార్యాలయం నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాస్థాయి సూచనలు సలహాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణను మరింత పారదర్శకంగా, పటిష్ఠంగా చేపట్టడానికి తరచూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ల ప్రతినిధులనుండి సలహాలు సూచనలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి 18 సంవత్సరాల నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని, సమీపంలోని గ్రామ సచివాలయాలను సందర్శించి ఓటర్ గా నమోదు చేసుకొన వచ్చునన్నారు. వయసుల వారీగా ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఫారం 6, 7, 8 ల క్లెయిమ్లను పారదర్శకంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ నమోదు ప్రక్రియకు సంబంధించి ఏవైనా ఆభంతరాలు, వినతులు ఉంటే ఎప్పటికపుడు తమ దృష్టికి తీసుకుని రావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలకు కనీసం 2 కి.మీ. దూరంలోపే ఉన్నాయని అంతకంటే ఎక్కువ దూరం ఉంటే ప్రత్యేక పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇస్తుందన్నారు. ఇంకా ఎక్కడైనా అవసరం అనుకంటే తగిన ప్రతిపాదనలు సమర్పిస్తామన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, ప్రక్రియల గురించి రాజకీయ పార్టీలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని తద్వారా రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా విశ్వాసం కలుగుతుందన్నారు. టిడ్కో గృహాలలో ఉంటున్న వారికి ఇంకా స్థానికంగానే ఓటు హక్కు ఉందని వీరు ఓట్లను టిడ్కో ప్రాంతానికి మార్పు చేయాలని ప్రతినిధులు కోరగా ఆ విధంగా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తరపున అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, జనసేన తరపున చిక్కాల సతీష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరపున భవాని, ఉప తాసిల్దార్ శివరాజ్, జూనియర్ అసిస్టెంట్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు ఊపిరి పోసిన పథకంజాతీయ ఉపాధి హామీ పథకంబీ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



పల్లెకు ఊపిరి పోసిన పథకంగా విరాజిల్లుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (నరేగా) పథకం అమ లులో భాగంగా రాష్ట్రం లోనే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని వివిధ పనుల పురోగతి పై సమీక్షించారు. జిల్లాలో ఈ ఆర్థికసంవత్సరంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టవలసిన 57 లక్షల పనిదినాలకు గాను 56 లక్షల పనిదినాల కల్పన సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ లు అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాబోయే ఆర్థిక సంవత్సరంలో చిన్న, సన్నకారు రైతులకు చెందిన లక్ష ఎకరాల్లో పండ్ల తోటల పెంచడానికి ప్రణాళికలు సిద్ధం, పంట సేద్యపు నీటి కుంటలు నిర్మాణం, కొండపల్లి హస్త కళాకారులకు ముడి సరుకు లభ్యత ఏటి కొప్పాక హస్త కళాకారులకు కావలసిన ముడి సరుకు లభ్యత బొబ్బిలి వీణల తయారీకి పనస మొక్కలు పెంచడానికి చర్యలు వంటి అంశాలు, పల్లె పండగ పనులైన గోకులాలు, సిసి రోడ్లు నిర్మాణాల పురోగతిపై సమీక్షించినట్టు కలెక్టర్ వివరించారు. బోగస్ మస్టర్లకు అడ్డుకట్ట వేయటంతోపాటు, పని వేళల్లో మార్పులు చేస్తూ కూలీలకు గిట్టుబాటు వేతనం అందించాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో పని క్షేత్రాలలో నీడ వరకు షెడ్లు ఏర్పాటు చేయాలని సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయడంతోపాటు ఆరోగ్య సురక్ష సేవలైన ప్రాథమిక చికిత్స మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వేతన మోనిటరింగ్ కమిటీతో పాటుగా మూడు అంచెల తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. ఉద్యోగులు అవినీతికి పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో బహుళ ప్రయోజనాలు ఒనగూరే విధంగా నరేగా అనుసంధానంతో వేతన కాంపోనెంట్, మెటీరియల్ కాంపోనెంట్ పనులు ప్రతిపాదిస్తూ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. సేద్యపు నీటి కుంటల ద్వారా నీటి ఎద్దడి తగ్గటంతోపాటు, భూగర్భజలాలు బాగా పెరుగుతాయని, నీటి కుంటల్లో చేపలను పెంచటంవల్ల వివిధ ఉపయోగాలు ఉన్నాయన్నారు పంట కుంటల ద్వారా అదనపు అదాయాన్ని పొందుతున్న రైతులను చూసిన ఇతర రైతులు సైతం తమ పొలాల్లో పంటకుంటలు తవ్వుకునేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నీటి కుంటల్లో చేపలు పెంచటం వల్ల, ఆ నీటిని పంట పొలాలకు అందించటం ద్వారా పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానం వల్ల భవిష్యత్తులో రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎస్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ ఈ పి రామకృష్ణారెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు అపరాల సాగుపై రైతులకు శిక్షణ.



ప్రజాభూమి, కాజులూరు.

కాజులూరు మండల పరిదిలో పలుచోట్ల రైతులకు భూసార పరీక్షలతో పాటు అపరాల సాగుపై వ్యవసాయ అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం మండలానికి చెందిన తర్లంపూడి మామిడాడ ,శీల , తదితర గ్రామాల్లో భూసార పరీక్షలు ఆధారంగా ఎరువుల యాజమాన్యంపై శిక్షణనిర్వహిచి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ కే.మాధవి విచ్చేసి రైతులకు భూసార పరీక్షలు చేయు విధానాన్ని తెలిపారు .అలాగే భూసార పరీక్ష కార్డు ద్వారా ఎరువుల వాడకాన్ని గురించి వివరించారు. తద్వారా ఎరువుల ఖర్చు తగ్గించుకుని ఆరోగ్యవంతమైన పంటను పండించడం ద్వారా నేలను విషతుల్యం కాకుండా కాపాడుకోవచ్చని వివరించారు.

కరప సబ్ డివిజన్ ఎడిఎ కె.బాబు రావు మాట్లాడుతూ రైతులందరూ వేసవి పంటగా మినుము , పెసరు పంటను పండిచాలని కోరారు. వాటికి అవసరమైన విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీ పై సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయం తో పాటు భూసారాన్ని పెంపొందించుకోవచని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, ఎఇఒ శ్రీనివాస్, సర్పంచులు నరాల బాలరాజు, కోమలి వెంకట రమణ , ఎంపిటిసి గొల్లపల్లి సింహాద్రి, వ్యవసాయ సహాయకులు రామకృష్ణ , దుర్గా ప్రసాద్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ అంచనాల కమిటీ సభ్యులుగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పార్లమెంట్ అంచనాల కమిటీ సభ్యులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఎన్నిక య్యారు. దేశంలో ఉన్న 543 మంది పార్లమెంట్ సభ్యులలో ఈ అంచనాల కమిటీలో 30 మంది సభ్యులను ఎన్నుకుంటారు. పార్లమెంటు లో ఉన్న అన్ని కమిటిల్లో అత్యున్నతమైన కమిటీ. వైకాపా పార్టీ నుంచి అంచనాల కమిటీ సభ్యునిగా పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి: డాక్టర్ భార్గవ్

ప్రజాభూమి, పులివెందుల




రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి అని రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ అన్నారు. శుక్రవారం పట్టణం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రంలో ఇంపాక్ట్ ఫౌండర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఇంపాక్ట్ విషెడోమ్ క్లబ్ బృందం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేయాలని ఉద్దేశంతో యువకులు వచ్చి రక్తదానం చేసిన యువకులను ఆయన ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇంపాక్ట్ విషెడోమ్ క్లబ్ ట్రైనర్ రమేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దుస్తుల వితరణ

ప్రజాభూమి, పులివెందుల



రంజాన్ పవిత్రమాసంలో ఉపవాసాల ద్వారా పేదలు, అనాధలు, వికలాంగుల ఆకలిబాధలు తెలుస్తాయని, అలాగే రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తాను సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద నిరుపేదలకు, అభాగ్యు లకు కేటాయించి అందజేసే ఫిత్రా, జకాత్ తదితర సేవాకార్యక్రమాలు సమాజంలో అత్యంత వెనుక బడ్డవర్గాలకు చేయూతనందించే%శీ%దుకు తోడ్పడ తాయని వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘు నాథ రెడ్డి పేర్కొన్నారు.రంజాన్ పవిత్రమాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఎస్ బి ఎస్ హెూమ్ నీడ్స్ యజమాని మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో వారి కుమారుడు మహమ్మద్ తౌఫిక్ ఆలీ చేతుల మీదుగా దివ్యాంగులకు నూతన దుస్తు లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్బిఎస్ మహమ్మద్ అలీ సేవాస్ఫూర్తిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘ సభ్యులు గంగయ్య, మహమ్మద్ వలి, భాషా, పఠాన్ హుసేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ క్రికెట్ టీం ఇఫ్తార్ సందర్భంగా బిర్యాని ప్యాకెట్లు పంపిణీ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



స్టార్ క్రికెట్ టీం యువకుల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం నాడు సాయంత్రం ఇఫ్తార్ సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ముస్లిం సోదరులకు ఇంటి వద్దకు వెళ్లి బిర్యాని ప్యాకెట్లు, అల్పాహారం,స్వీట్లు, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టార్ క్రికెట్ టీం సభ్యులు డాక్టర్ జిలాని భాష మాట్లాడుతూ 2001లో స్టార్ క్రికెట్ టీం ప ప్రారంభించామని అప్పటినుండి ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు ఈ ఇఫ్తార్ కార్యక్రమానికి సహకరించిన స్నేహితులకు స్టార్ క్రికెట్ టీం కుటుంబ సభ్యులకు(అల్లా) భగవంతుని దయ, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని డాక్టర్ జిలాని భాష అన్నారు.

## రిచ్ కిడ్ సినిమాకు క్లాప్ కొట్టిన వైయస్ వెంకటరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



లింగాల మండలం చిన్న కుడాల గ్రామంలో మంజు నాథ ప్రొడక్షన్స్ టు ఆధ్వర్యంలో ప్రొడ్యూసర్ మంజునాథ రెడ్డి, డైరెక్టర్ షఫీ,అనిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిచ్ కిడ్ తెలుగుసినిమాకు శుక్ర వారం వైయస్ వెంకటరెడ్డి క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు మురళి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి మాట్లాడుతూ గతంలో మా ఊరు సినిమా తీయడం జరిగిందన్నారు. మంజునాథ ప్రొడక్షన్స్ టు ఆధ్వర్యంలో రిచ్ కిడ్ చిత్రాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. నాలుగు రోజులపాటు చిన్న కుడాలగ్రామంలో ఈ చిత్రం నిర్మించడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు లింగాల మండలం తాతిరెడ్డి పల్లె గ్రామంలో ఈ చిత్రాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి, రైతు బిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, పఠాన్, మురళి,చిక్కని హరికుమార్, భాష, సారెడ్డి గంగాధర్ రెడ్డి,బ్రాహ్మణ పల్లె చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

ప్రజాభూమి, వేంపల్లె




మారుతున్న జీవన విధానం ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న, పారిశ్రామిక విప్లవం, వైజ్ఞానిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఫలితంగా ప్లాస్టిక్ వస్తువుల ద్వారా కలిగే నష్టాలు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయటానికి కళాశాలలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ఫలితాలు, వాటిని మరలా ఉపయోగించుట ద్వారా కలిగే లాభాలు మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైడ్ టీచర్ కవి వరప్రసాద్ ప్లాస్టిక్ వ్యర్ధాలను ఎలా మరల ఉపయోగించుకోవచ్చో విభిన్న పద్ధతుల ద్వారా వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. వారు ఏర్పరచిన సాంస్కృతిక బృందం ద్వారా చెక్కభజన, కళా నృత్యాల ద్వారా ప్లాస్టిక్ వస్తువుల ద్వారా కలిగే అనర్ధాలు, మన యొక్క బాధ్యతలను స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న బాల బాలికలకు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ తరపున బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి మల్లేశ్వరమ్మ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమ మైనింగ్ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

### -పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ( సమన్వయ కర్త )మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి,వేముల



వేముల మండలంలో జరుగుతున్న ఆక్రమ మైనింగ్ తవ్వకాలపై దాడులు చేసి చర్యలు చేపట్టాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ (సమన్వయ కర్త )మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం , మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఉన్న తహాశీల్దార్ ఎం. గీత రాణిని , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, సమన్వయ కర్త ,ధ్రువ కుమార్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్ తో కలిసి శాలువతో సత్కరించారు. అలాగే ఆక్రమ మైనింగ్ పై పిర్యాదు చేశారు. ఆక్రమ మైనింగ్ తవ్వకాలు వలన చాలా మంది కూలీల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ అనుమతితో ఉన్న వాటికి పనులు చేసుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మైనింగ్ చేయడం వలన గొర్రె కాపరులు కూడ నష్టం జరుగుతున్నదని చెప్పారు. ఎక్కడ పడితే అక్కడ మైనింగ్ పనులు చేపట్టడం వలనే ఇటివల వేముల మండలంకు చెందిన రామచంద్ర అనే కూలి మైనింగ్ పనులు చేస్తూ మృతి చెందిన సంఘటనను గుర్తు చేశారు. అలాగే గత ప్రభుత్వ పాలనలో అర్హత లేని వారికి కూడ డికెటి భూములు ఇచ్చి పట్టాలు ఇచ్చారని వాటిని రద్దు చేయాలని కోరారు. అర్హత కలిగిన రైతుకు డికెటి పట్టాలను ఇవ్వాలని విన్నవించారు. అలాగే హౌసింగ్ సమస్యలు కూడ మండల వ్యాప్తంగా ఉన్నాయాని వాటిని కూడ పరిష్కారించి లబ్ధిదారులు ఇంటి నిర్మాణా పనులు చేసుకొనేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. స్పందించిన తహాశీల్దారు గీతారాణి ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హమీ ఇచ్చారు. అలాగే డికెటి పట్టాలపై, అక్రమ మైనింగ్ తవ్వకాలపై కూడ చర్యలు తీసుకొనేందుకు కృషి చేస్తానని తెలిపారని చెప్పారు. తహాశీల్దార్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ నేతలు

## అడవుల రక్షణ - మన బాధ్యత, విద్యార్థులు ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్క నాటండి

### ట్రైనీ ఐ ఎఫ్ ఎస్ అధికారి శ్రీకాంత్ ,కరెస్పాండెంట్ రామ తులసి

ప్రజాభూమి ఒంటిమిట్ట :



ప్రపంచ అటవీ శాఖ. దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ ఐ ఎఫ్ ఎస్ అధికారి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై, అడవుల ప్రాముఖ్యత, వాటి సంరక్షణ అవసరం, అటవీ చట్టాల (ఫారెస్ట్ కారిడార్) పాత్ర తదితర అంశాలపై విలువైన సందేశం అందించారు.

**అడవుల రక్షణ – సమాజం , విద్యార్థుల బాధ్యత**

ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, “అడవులు మన జీవనానికి అత్యంత అవసరం. ఇవి వాతావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా, మనకు ఆక్సిజన్, నీరు, జీవ వైవిధ్యం, మట్టిసారవంతత వంటి అనేక ప్రాణాధార మార్గాలను అందిస్తాయి. అయితే అడవుల వినాశనం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అడవులను రక్షించేందుకు కృషి చేయాలి” అని తెలిపారు. విద్యార్థులు అటవీరంగంపై మక్కువ పెంచుకునేలా ప్రసంగించారు.

**విద్యార్థులకు పోటీలు – విజేతలకు బహుమతులు**

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

1.మన అడవులను మరియు వన్యప్రాణులను ఎందుకు రక్షించాలి?

2.ప్రకృతిని రక్షించడంలో విద్యార్థుల పాత్ర?

3.అరణ్య ఉచ్చేదనం భూమిపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?

4.మనుషులు మరియు ప్రకృతి మధ్య సంబంధం?

5. నేను ఇష్టపడే అడవి జంతువు!వంటి అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఆకట్టుకునేలా ప్రసంగించి, అడవుల ప్రాముఖ్యతను గొప్పగా వివరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్‌లు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఎఫ్ఎస్ శ్రీకాంత్ విజేతలను అభినందిస్తూ, “విద్యార్థుల్లో ఇలాంటి చైతన్యం పెరగడం ఎంతో అవసరం. భవిష్యత్తులో మీరంతా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలి” అని అన్నారు. ప్రతి పుట్టినరోజున మొక్క నాటాలి %-% కరస్పాండెంట్ రామ తులసి పిలుపఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించాలి. ఇది పర్యావరణ పరిరక్షణకు మన వంతు కృషి. ఒక వ్యక్తి జీవితకాలంలో కనీసం 50 మొక్కలు నాటితే భవిష్యత్ తరాలకు గొప్ప బహుమతి ఇవ్వగలం” అని అన్నారు. “ప్రకృతిని ప్రేమిద్దాం %-% చెట్లను పెంచుదాం” అనే నినాదంతో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాధ్యాపకులు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు సురేష్, ఉప అటవీ క్షేత్రాధికారి నాగూ నాయక్, ఎఫ్ ఎస్ ఓ బ్రహ్మయ్య ఇతర అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. “విద్యార్థుల్లో చిన్నతనం నుంచే పర్యావరణ అవగాహన పెంపొందించాలి. ఈ పోటీలు, కార్యక్రమాలు వారిలో సామాజిక బాధ్యతను పెంచుతాయి” అని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్ మనదే!ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల ఆసక్తిని పెంచటమే కాకుండా, భవిష్యత్‌లో బాధ్యతాయుతమైన పౌరులుగా మారేందుకు ప్రేరేపించింది.అడవులను కాపాడితేనే భవిష్యత్ తరాలకు మంచి జీవనం అందించగలం అనే నినాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## అంధుల ఆశ్రమానికి ఎస్ఎంఎస్ చేయూత

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణస్వామి అంధుల ఆశ్రమానికి శుక్రవారం ఎస్ఎంఎస్ చేయూత అందించింది. ఎస్ఎంఎస్ కంపెనీ ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ చీఫ్ విజిలెన్స్ అధికారి ఖలీల్ సౌదాగర్ ఆధ్వర్యంలో ఆశ్రమానికి మంచాలు, బియ్యం ప్యాకెట్లు, దుప్పట్లు చీరలు,టీ షర్టు, ప్యాంట్లు వికలాంగులకు కావలసిన సామాగ్రి, ఆశ్రమంలో వృద్ధులు కూర్చునేందుకు బల్లలు, సుమారు రెండు లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను ఆశ్రమానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ విజిలెన్స్ అధికారి ఖలీల్ సౌధాగర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాలకు ,అనాధ ఆశ్రయ ఆశ్రమాలకు, ప్రభుత్వ పాఠశాలలు చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందిస్తున్నామన్నా రు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకొని తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. సమాజంలో ఎంతోమంది వికలాంగులు వృద్ధులు కంటి చూపులేని మహిళలు కు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎస్ఎం ఎస్ కంపెనీ ఎల్లప్పుడూ ముందుం టుం దన్నారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ నరసింహులు, ఎస్ఎంఎస్ కంపెనీ జి ఎం హెచ్ ఆర్ నిషికాంత్ బోరే, నరేష్ నాగ పూ రే, డిప్యూటీ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి సీనియర్ ఎగ్జిక్యూ టివ్ సురేష్ కుమార్ రెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ ప్రసాద్,సీనియర్ పాత్రికేయుడు రంగ నాయకులు, ఆశ్రమం నిర్వాహకులు రామ్మోహన్ పాల్గొన్నారు.

## దేశానికి యువత వెన్నముక లాంటివారు: రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కడప నగరం లోని శ్రీ కె ఎస్ ఆర్ ఎం కాలేజీ అఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉదయం భారత ప్రభుత్వ యువజన క్రీడాలశాఖ మరియు నెహ్రూ యువకేంద్ర సంయుక్త ఆధ్వర్యములో జరిగిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమములో ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ భారతదేశములో ఉన్న యువత ఏ దేశంలో లేరని కడప అన్నమయ్య జిల్లాల నుంచి వచ్చిన యువకులకు శంకర్ దేశభక్తి జాతీయ సమైక్యత గురించి వివరించారు ఈ కార్యక్రమం లో కె ఎస్ ఆర్ ఎం కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి వి ఎస్ మూర్తి వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరప్రసాద్ యోగివేమన విశ్వావిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త వెంకటరమిరెడ్డి నెహ్రూ యువ కేంద్ర కడప సమన్వయకర్త మణికంఠ న్యాయవాది సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి వివేకానందుని చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం డాక్టర్ శంకర్ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.



## ఉపాధి హామీ పనులు స్వర్ణాంధ్ర పనులు తనిఖీ చేసిన ఎంపీడీవో

ప్రజాభూమిఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలం గ్రామ పంచాయతి నందు శుక్రవారం ఎంపీడీవో కుళ్ళాయి బాబు మరియు ఉపాధి సిబ్బంది కాలువ పూడికతీత పనులను తనిఖీ చేయడమైనది.ఇందులో ముఖ్యంగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ, రోజు కూలీ మరియు ఎండలకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పనివేళలు వంటి విషయాలను వారికి క్షుణ్ణంగా తెలియజేయడమైనది. కొత్త మాధవరం లోస్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తడి చెత్త పొడి చెత్త కార్యక్రమం పై అవగాహన కల్పించారు

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన టిడిపి బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాశీనాయన ఆలయ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా, సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులపై చర్చించగా, తాగునీటి సమస్య పరిష్కారానికి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రోత్సహించి ట్యాంకులు నిర్మించాలని కోరినట్లు తెలియజేశారు. బద్వేల్ నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని, అలాగే, తెలుగు గంగా ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. యం.ఐ. ప్రాజెక్టులకు నీటిని సరఫరా చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల ఆమోదం కోరినట్లు పేర్కొన్నారు. అలాగే, భాక్రాపేట–తాటిచెర్ల మోటు రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసి జాతీయ ప్రాజెక్టులలో చేర్చేందుకు కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం సమర్పించిన విషయాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదనలు పంపిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రితేష్ రెడ్డి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు.

ప్రజాభూమి



## మోహన్ బాబుయూనివర్సిటీఅధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం ..!

ప్రజా భూమి,చంద్రగిరి



చంద్రగిరి మండలం, ఏ. రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో డేటా సైన్స్ విభాగం నందు 18 సంవత్సరాలుగా అధ్యాపకుడుగా పనిచేస్తున్న పి. బాషా కు కె.యల్. యూనివర్సిటీలో పరిశోధకుడిగా చేరారు."ఎ హైబ్రీడ్ వాకింగ్ అసిస్టెంట్ సిస్టమ్ ఫర్ విజువలీ ఇ ఫైర్డ్ పీపుల్ త్రూ సెన్సార్ అండ్ ఐ ఓ టి టెక్నలజీస్" అనే అంశంపై పరిశోధన చేసి పి హెచ్ డి అవార్డును అందుకున్నారు.భాషా శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివి ఇక్కడే అధ్యాపకుడిగా ప్రస్థానం ప్రారంభించి డాక్టరేట్ పట్టాను సాదించడం ఎంత గొప్ప విషయం అన్నారు. డాక్టర్ పట్టానుపొందిన భాషను ఎం బి యు ఛాన్స్ లర్ డాక్టర్ మోహన్ బాబు,ప్రో ఛాన్స్ లర్ మంచు విష్ణు, డైరెక్టర్ వినయ్ మహేశ్వరి,ప్రో వోస్ట్ డాక్టర్ నాగరాజ రామారావు వైస్ ఛాన్స్ లర్ ప్రొ ఫొపసర్ కరుణాకరన్,రిజిస్టర్ డాక్టర్ సారధి డిఎఫ్ఏ రవిశంకర్,డీన్లు,అధ్యాపకులు అభినందించారు.

## మహిళలు మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి.!

### -బాలిరెడ్డిపాళెం వైద్యాధికారి డాక్టర్ బి.రంగదీప్తి..

### -స్విమ్స్ ఆధ్వర్యంలో నెల్లిపుడి, కల్లూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్..


ప్రజా భూమి, చంద్రగిరి (తిరుపతి)



ప్రాథమిక దశలో రొమ్ము క్యాన్సర్ ను గుర్తించేందుకు 35ఏళు దాటినమహిళలందరూ మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలని బాలిరెడ్డిపాళెం పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ బి.రంగదీప్తి సూచించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం బాలిరెడ్డిపాళెం పిహెచ్ సి పరిధిలోని నెల్లిపుడి, కల్లూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. బాలిరెడ్డిపాళెం పిహెచ్ సిలో మార్చి 24న వాకాడు-1, గొల్లపాళెంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, సర్పంచులు బి.పోలమ్మ, విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, హెల్త్ విజిటర్ అనూరాధ, సిహెచ్ఓ సలోమి, పిహెచ్ ఎన్ పద్మావతి, ఎంఎల్ హెచ్ పిలు నవరత్న, ప్రవీణ, ఏఎన్ఎంలు నాగమణి, తులసి, స్థానికవైద్య,సచివాలయ సిబ్బంది,ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## వైసిపి సర్పంచ్ తెలుగుదేశం పార్టీలో చేరిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం పంచాయితీ గ్రామ సచివాలయం ను ప్రారంభించారు . ఈ సందర్భంగా పెద్ద నాగులవరం గ్రామ సర్పంచ్ ఓర్సు వీరబాబు మరియు ఆరుగురు వార్డు మెంబర్లు శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి సమక్షంలోతెలుగుదేశం.పార్టీలోచేరారుఈసందర్భంగాశాసనసభ్యుల వారు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన వారిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలుగుదేశం పార్టీ పట్ల కమిట్మెంట్ ఉన్నవారు ఎవరైనా పార్టీలో చేరవచ్చు అని అన్నారు. పెద్ద నాగులవరం సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషం అని తద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ.20,000 విలువ చేసే టీవీ అందజేత

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని 18 బ్లాక్ లో గల అంగన్వాడి పాఠశాలలో దైవశ్రీ సిందే శివాజీ స్వామీజీ 20000 రూపాయలు విలువ చేసే టీవీ ని మార్కాపురం టిడిపి నాయకులు కందుల వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా కందుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేవాన్ష్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని ఆయన అన్నారు, టీవీని అందచేసిన శివాజీ స్వామి మరెన్నో సేవా కార్యక్రమాల్లో ముందు ముందు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ ఖలీద్, షేక్ మహమ్మద్ అలీ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రజా దర్బార్ ను వినియోగించుకోవాలి

### భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఉదయం 10 గంటలకు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆఫీస్ దగ్గర,జరగబోయే ప్రజా దర్బార్ గురించి మన జాతీయ కౌన్సిలర్ నెంబర్ ఈ శాసనాల సరోజినీ గారు గడియార స్తంభం దగ్గర ప్రజలను ఉద్దేశించి, ప్రజా దర్బార్ అవశ్యకత గురించి వివరించటం జరిగింది, ప్రజలందరికీ రేపు ప్రజాదర్బార్లో సంబంధిత ఆఫీసర్స్ అక్కడికి వస్తారు,మనఅసెంబ్లీశాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ,ప్రజా దర్బారు నడుస్తుంది, ఎవరికైనా ఏవైనా సమస్యలు ఉన్న,గ్రామాలలో సమస్యలు ఉన్న , అలాగే,అందరికీ పనికి వచ్చే పనులు, కాలేదన్నా, ప్రజా దర్బార్ వేదిక మీద చెప్పుకోవాలని ,వివరించడం జరిగింది. అలాగే ఎన్డీఏ ,ప్రభుత్వం బలపరచాలని, అదేవిధంగా ప్రజా దర్బారు జయప్రదం చేయాలని, జాతీయ కౌన్సిలర్ శాసనాల సరోజిని కోరడమైనది,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మొర్రిబోయిన చిన్నయ్య అదేవిధంగా సీనియర్ మహిళా మోర్చా నాయకురాలు మద్దెల లక్ష్మీదేవి ,అదేవిధంగా ప్రముఖ లాయర్ కడియం రామయ్య పి, కామేశ్వరరావు సీనియర్ నాయకుడు పైసాని నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది, అందరికీ ధన్యవాదాలు.



## ఎస్వీ అన్నదానం, ఎస్వీ ప్రాణదానం తరహాలో శ్రీవేంకటేశ్వర ఆలయాల నిర్మాణాలు..!

### భక్తులకు నేరుగా అన్నదానం చేస్తే వచ్చే తృప్తి వెలకట్టలేనిది:నారా చంద్రబాబు నాయుడు..

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుమల)





టిటిడిలో ఎస్వీ అన్నదానం, ఎస్వీ ప్రాణదానం తరహాలో శ్రీవేంకటేశ్వర ఆలయాల నిర్మాణాలు చేపడుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తిరుమలలోని శ్రీ పద్మావతీ అతిథి గృహంలో టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె శ్యామల రావు, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి లతో శుక్రవారం మీడియా ప్రతినిధులతోరాష్ట్రముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మాట్లాడుతూ, దేశంలోని అన్ని రాజధానులలో శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను నిర్మించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అన్నట్లు, గ్రామాల్లోని ఆలయాల్లో ప్రతి ఒక్కరూ సేవ చేయాలని కోరారు. శ్రీవారి సేవను మరింత పకడ్బందీగా అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. అమరావతిలో శ్రీనివాస కల్యాణోత్సవం ద్వారా నూతనోత్సాహం, నమ్మకం పెరిగిందన్నారు. శ్రీవారి ఆశీస్సులతో రాజధాని పునఃనిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. టిటిడిలో ఎలాంటి వ్యాపారాత్మక నిర్మాణాలు చేపట్టరాదన్నారు. శ్రీవారి పవిత్రతను కాపాడేందుకు ప్రతిఒక్కరూపనిచేయాలని సూచించారు. నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకోవడం, మాతృశ్రీ అన్నదానం భవనంలో భక్తులకు ఒక రోజు అన్నదానం చేసేలా ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులకు నేరుగా అన్నదానం చేస్తే వచ్చేతృప్తి వెలకట్టలేని దన్నారు. ఇలాంటికార్యక్రమాలు ద్వారా భావితరాలకు సంస్కారం నేర్పినట్లు అవుతుందని, సమాజ హితం కోసం పనిచేసినట్లు అవుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, ఈరోజు ఎస్వీ అన్నదానం ట్రస్ట్ కు భక్తులు రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ను డొనేట్ చేశారన్నారు.ఏడు కొండలకు ఆనుకుని ఉన్న ప్రాంతంలో ఎలాంటి అపవిత్ర కార్యకలాపాలు జరగడానికి వీలు లేకుండా చేస్తామన్నారు. అలిపిరి సమీపంలో ముంతాజ్ హోటల్, ఎమ్మార్, దేవలోక్ ప్రాజెక్టులకు కేటాయించిన భూములను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దేశ, విదేశాల్లో శ్రీవారి ఆస్తులు కాపాడేందుకు చర్యలుతీసుకుంటామన్నారు . టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు హిందువులే అయ్యుండాలని, అన్యమతస్తులకు మరోచోట ప్రత్యామ్నాయం చూపుతామని తెలిపారు. ఎవరి మత సంస్థల్లో వారే పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏడు కొండలు శ్రీవారి సొంతమని, తిరుమలలో ఎలాంటి అపవిత్ర కార్యాకలపాలు చేయడం, వ్యాపారధోరణితోచూడడం జరగకూడదన్నారు. తిరుమలలో ఉన్న వ్యక్తులెవ్వరూ అపచారం చేయకూడదనిసూచించారు.

## యు సి ఐ ఎల్ తుమ్మలపల్లె భద్రతా వారోత్సవం

### -2025ను గ్రాండ్ ముగింపు వేడుక మరియు బహుమతుల పంపిణీతో ముగించింది:

ప్రజాభూమి, వేముల









తుమ్మలపల్లెలోని యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యు సి ఐ ఎల్, 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను స్ఫూర్తిదాయకమైన ముగింపు వేడుక మరియు బహుమతుల పంపిణీ కార్యక్రమంతో విజయవం తంగా ముగించింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలలోని ఉద్యోగులు చురుకుగా పాల్గొనడం జరిగింది, ఇది సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన కార్యాలయాన్ని పెంపొందించడానికి , యు సి ఐ ఎల్ ,యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా జిల్లా అటవీ అధికారి ఎం. శివ కుమార్ , జనరల్ మేనేజర్ (మిల్లు) సుమన్ సర్కార్ హాజరయ్యారు. ఉద్యోగులు భద్రత మరియు ఆరోగ్య ప్రతిజ్ఞను స్వీకరించారు, కార్యాలయ భద్రతను కాపాడుతామని, నిబంధనలను పాటిస్తామని మరియు ప్రమాదాలు మరియు వృత్తిపరమైన ప్రమాదాలను నివారించే అలవాట్లను పెంపొందించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సంవత్సరం వేడుకల్లో భద్రతా అవగాహనను ప్రోత్సహించడానికి బహుళ పోటీలు ఉన్నాయి. మొత్తం 95౦ మంది ఉద్యోగులు వివిధ భాషలలో వ్యాస రచన, నినాదాల పోటీ, పోస్టర్ తయారీ మరియు భద్రతా క్విజ్తో సహా వివిధ పోటీలలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో, ఈ పోటీలలో విజేతలను సుమన్ సర్కార్ జీఎం, బి. , డీజీఎం(అకౌంట్స్) సి.మతివానన్ డీజీఎం, ఎస్ అండ్ పి ,సత్కరించారు. ప్రముఖ విజేతలలో , హర్ష, ఎం. అశోక్ రెడ్డి, సి. వంశీ కృష్ణ, జి. రామ్ ప్రసాద్, ఎ. అమ్జత్ అలీ, సురేష్ బాబు, సి. బాల అంకన్న, హిమాన్షు తివారీ, వై. రాజేశ్వర రెడ్డి, ఇందు శర్మ మరియు ఎస్.కె శర్మ ఉన్నారు. ఈ పోటీలలో ప్రదర్శించబడిన ఉత్సాహం మరియు సృజనాత్మకత యు సి ఐ ఎల్ ,యొక్క బలమైన భద్రతా అవగాహన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ప్రత్యేక గుర్తింపు విభాగంలో, కార్యాలయ భద్రత మరియు పరిశుభ్రతను కాపాడుకోవడంలో వారి అసాధారణ కృషికి "సేఫ్టీ %ఠ% హౌస్ కీపింగ్ అవార్డు 2025"తో సత్కరించబడిన ఉద్యోగులు: వై. రాజేశ్వర రెడ్డి (మెకానికల్-మిల్ విభాగం), ఎ. పవన్ కుమార్ రెడ్డి (ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం), ఆర్. రుకుమాంగడ రెడ్డి (ఎలక్ట్రికల్ విభాగం), జి. గోపీనాథ్ రెడ్డి (మిల్ హౌస్), జి. నాగేంద్ర (కెమికల్ విభాగం). ఈ కార్యక్రమంలో సుమన్ సర్కార్ మాట్లాడుతూ, నిరంతర భద్రతా మెరుగుదలల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, "భద్రత కేవలం ఒక విధానం కాదు - ఇది ఒక బాధ్యత. ప్రమాద రహిత పని వాతావరణాన్ని నిర్ధారించడానికి ప్రతి ఉద్యోగి తమ రోజువారీ పనులలో భద్రతను ఏకీకృతం చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎల్. రాజేష్ మరియు విపిన్ కుమార్ శర్మ సమన్వయం చేశారు, వీరు వారపు కార్యకలాపాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. భద్రతా వారోత్సవం 2025ని అద్భుతమైన విజయంగా మార్చడంలో ఉద్యోగులు, నిర్వాహకులు మరియు స్వచ్ఛంద సేవకుల అంకితభావ కృషికి యు సి ఐ ఎల్, నాయకత్వం ప్రశంసలు వ్యక్తం చేసింది. వేడుకలు ముగిసినప్పటికీ, యు సి ఐ ఎల్ ,భద్రత పట్ల తన నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటించింది, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని మరియు భద్రతను కేవలం ఒక అభ్యాసంగా కాకుండా ఒక అలవాటుగా మార్చుకోవాలని కోరారు. సురక్షితమైన కార్యాలయం ఉత్పాదక కార్యాలయం అని కృతజ్ఞతలు తెలుపుతూ మరియు గుర్తు చేస్తూ ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అభిజ్ఞాన్, వాసుదేవ్ రెడ్డి, గౌతమ్ కె., మోహన్ రెడ్డి, విజయ్ కుమార్, విలియం క్యారీ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై పోలీసుల ఆకస్మిక దాడులు

### -పట్టుబడ్డ పోలీస్ కానిస్టేబుల్ -పోలీసుల అదుపులో నిర్వాహకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో వ్యభిచార గృహాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి నిర్వాహకులతో పాటు కానిస్టేబుల్ ను అదుపులోకి తీసుకున్నారు. సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ పరిధిలోని మోడల్ కాలనీలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న బోయపేటకు చెందిన మంజుల చాలా రోజుల క్రితం కుటుంబ కలహాల కారణంగా అతను విభేదించి తన పిల్లలతో పాటు ఒంటరిగా మోడల్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. గతంలో హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన పురుషోత్తం అను పోలీస్ కానిస్టేబుల్ తో ఆమె పరిచయం పెంచుకొని అతని ద్వారా మోడల్ కాలనీలో ఒక ఇంటిలో వ్యభిచార గృహం నిర్వహిస్తూ ఉండేది. ఈ నెల 18వ తేదీ రాత్రి రాబడిన సమాచారం మేరకు వ్యభిచార గృహంపై ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. వ్యభిచార గృహంలో ఉన్న నిర్వాహకురాలు మంజుల, పోలీస్ కానిస్టేబుల్ పురుషోత్తమ్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్టు సిఐ తెలిపారు. అదే విధంగా బీచుగానిపల్లికి చెందిన ఈశ్వర అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. కాగా పట్టణంలోని సీపీఐ కాలనీ ఎస్.బాబా, ఇతని భార్య షాజియా వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆకస్మిక దాడులు నిర్వహించి వ్యభిచార గృహ నిర్వాహకులు బాబా, అతని భార్య సాజియా మరో బాధితురాలు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఇందులోవ్యభిచార గృహం నిర్వహిస్తున్న బాబా, షాజీయాలపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## మామిడిలో టేబుల్ రకాలకు ఫ్రూట్ కవర్స్ వాడి నాణ్యతను పెంచుకోండి. ఉద్యాన అధికారినణి ఎస్.శైలజ..!

ప్రజాభూమి,చంద్రగిరి:



మామిడి లో టేబుల్ రకాలయిన బేనిషా, మల్లిక, రసాలు , పెద్ద నీలం, నీలం, ఖాదర్, హిమాయత్ పసంద్, కలర్ తోతాపురి రకాలకు ఫ్రూట్ కవర్స్ కట్టే సంప్రదాయాన్ని కొనసాగించి కాయ నాణ్యత పెంచుకోవాలని మండల ఉద్యాన అధికారణి శైలజ తెలిపారు. ఈ పద్ధతిని కాలానుగుణంగా మామిడి రైతులు అనుసరించాలని చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ తెలిపారు. ఫ్రూట్ కవర్స్ వాడటం వలన కాయ దశలో మామిడిని ఆశించే మంగు, టెంక పురుగు, ముడ్డి పుచ్చు పురుగు, పండు ఈగ, తెగుళ్ళు,ఎండ తీవ్రత మరియు వడగండ్ల వాన నుండి కాయలను కాపాడుకోవచ్చని, ఈ ఫ్రూట్ కవర్ కట్టిన కాయ ధర మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర లేదా రెట్టింపు ధరకు అమ్మవచ్చని తెలిపారు. ఫ్రూట్ కవర్స్ ను కాయ కోడి గుడ్డు పరిమాణంలో ఉన్నపుడు కట్టాలని, కట్టిన 50 రోజుల తరువాత కాయలని కోయవలసి ఉంటుందన్నారు. ఈ విధంగా కవర్ కట్టిన కాయలు ఎక్కువ రోజులు పాడవకుండా నిల్వ కూడా ఉంటాయి. కాయ పరిమాణాన్ని బట్టి 4 రకాల ఫ్రూట్ కవర్ సైజ్ లు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి ఉద్యాన శాఖ ద్వారా ఒక ఎకరాకు 4000 రూపాయలు గరిష్టంగా 2.5 ఎకరాకు 10000 రూపాయలు రాయితీ కూడా ఇస్తుందనీ, ఆసక్తి గల రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఉద్యాన అధికారిణి శైలజ తెలిపారు. ఈ శుక్రవారం తొండవాడ గ్రామానికి చెందిన రైతు వెంకట్రామిరెడ్డి మామిడి తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు లత , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్వధర్మం లోకి చేరిన ఆకవీడు గ్రామం లోని 10 కుటుంబాలు

ప్రజాభూమి మార్కాపురం..



మార్కాపురం విశ్వహిందూ పరిషత్ శాంతి హోమం కార్యక్రమం లో భాగంగా గా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు వీరారావు ఆధ్వర్యంలో శుక్రవారం న కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా త్రిపురాంతకం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ప్రాంగణంలో 13 కుటుంబాలు స్వధర్మం స్వీకరించారు.ఈ సందర్భంగా వీరారావు మాట్లాడుతూ హిందూ ధర్మం లో క్రమశిక్షణ సత్ప్రవర్తన అధికంగా ఉంటాయని ధర్మ పరిరక్షణ కోసం సోదరులం అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రముక్ శ్రీనివాసరావు,గ్రందే రమణారావు,మండల ధర్మ ప్రచార ప్రముక్ వెన్ననాశరెడ్డి, ధర్మ ప్రచార జిల్లా ప్రముఖ వెంకట రాములు, పుల్లలచెరువు మండల ధర్మ రక్షక నాగిరెడ్డి,వై పాలెం ధర్మ రక్షక్ వీరప్పనాయుడు,విబాగ్ కార్యదర్శి ఎం కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గురుస్వామి, ధర్మ రక్షక్ రమణారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్,బ్యూటీ పార్లర్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం లోని ఎల్ఐసి సెంటర్లో కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా కుట్టు శిక్షణ మరియు బ్యూటీ పార్లర్ శిక్షణ కేంద్రాన్ని మార్కాపురం బిజెపి నాయకులు సందర్శించి కేంద్ర,రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వాలు మహిళలకు అందిస్తున్నటువంటి పథకాలను వివరించి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలందరూ అభివృద్ధిచెందాలనికోరడమైనది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు,కెరాజ శ్రీకాంత్ పట్టణ అధ్యక్షులు పాదర్తి. ఆంజనేయులు,మర్రిపూడి రామకృష్ణ,గురుమూర్తి,కరీం భాష ట్రైనింగ్ ప్రోగ్రామ్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677